Reg. No. 1118. విడిపత్రిక అణా ౧౫.

ఆంధ్రపత్రిక

300115

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS, SATURDAY, 27-5-1944 No. 49

బాపాలాల్ అండ్ కో.,
శ్రేష్ఠమయిన వజ్రములు
చాల తక్కువధరలకు లభించు స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్తన్‌బజార్, మదరాసు.

ఇంఫాల్ ఆక్రమణకు జపాన్ ప్రయత్నాలు

సిల్చార్, టిడ్డిం, టామూరాస్తాల్లో శత్రువిజృంభణ

సింహళ, మే 25: పెద్దనన్నాలువచ్చిపడేలోపునే ఇంఫాల్‌ను ఎల్లాగయినా పట్టుకుతీరాలని శత్రువు గట్టిగా సంకల్పించుకోవటం, అందుకని సిల్చార్, టిడ్డిం, టామూ రస్తాలలో బాగా విజృంభించటం, మిట్కినామట్టడి తప్పించుకో యత్నించటం, చిటగాంగ్ దక్షిణాన మాయూ శ్రేణుల్లో దూసుకురా ప్రయత్నించటం, జబూబం, వాకాన్ విజేతకు స్టిల్వెల్ మెప్పు మెహర్బానీ-ఇవీ ఇవాళ విశేషాలు.

స్టానిస్లావోవ్‌దపహరాదళాల సంఘర్షణ

ఇతర స్థలములలో మార్పులేదు

మాస్కో, మే 25: నేటి సోవియటు ప్రకటన యీలా చెబుతున్నది: స్టానిస్లావోవు విభాగపుస్కాల ఆగ్నేయమున పహరాదళాల సంఘర్షణలు జరిగెను. స్టానిస్లావోవుపద్ద సంఘర్షణలో సోవియటు సైనికులు 200 మందికిపైగా శత్రుసైనికులను హతులొనర్చి పలువురైదీలను పట్టుకొన్నారు.

మే 25 వ తేదీని యుద్ధరంగములలో చెప్పదగిన మార్పేమీలేదు. 24 వ తేదిని 17 శత్రువిమానాలు నష్టపరుపబడెను. సోవియటు నాకాదళ విమానాలు 24 వ తేదీ రాత్రి ఫిన్లాండు సింధుశాఖలో రెండు శత్రు రవాణా నావలను ముంచెను.

రాయిటర్.

టర్కీకి అరువు కవులు సహాయము

వాషింగటను, మే 25: అమెరికా, బ్రిటను దేశాలు టర్కీకి అరువు కవులు స్కీము క్రింద సహాయులను ఆపివేశాయనే వార్తను అమెరికా కార్యదర్శి ఎడ్వర్డు ఆర్. స్టెటినియస్ గారు నిన్నటి రోజున ధృవపరిచారు. కొన్నాళ్లనుండి యీ రవాణాలన్నీ ఆపివేయబడ్డాయని వారు చెప్పారు. రాయిటరు.

మార్కస్ దీవిపై విమానదాడి

వాషింగ్టను, మే 25: టోకియోకు 1200 మైళ్ల దూరమున మాత్రమే గల జపానువారి మార్కస్ దీవిని విమానవాహక నావలలో నుండి అమెరికను విమానాలు దెబ్బతీసి, అక్కడనుండి ఆగ్నేయానికి వెళ్లి, వేక్ దీవిపై 170 టన్నుల బాంబులు కురిపించాయి. ఈ దాడులు మే 19, 20, 23 తేదీలందు జరిగాయి. రాయిటర్.

వాలస్ ఇండియారాడు

వాషింగ్టన్, మే 24:

అమెరికా వుపాధ్యక్షుడు వాలస్ చైనా చూశాక ఇండియా వెళతాడనే మాట అబద్ధ, ఆయనకు చాలా ఆహ్వానాలు వచ్చినమాటనిజం. ఆయనకు వ్యవధి లేదని ఆయన కార్యాలయం వారి ప్రకటన చెబుతోంది.

ఆగ్నేయ ఆసియాకమాండు ప్రకటన ఇల్లా చెబుతోంది: మిట్కినా వద్ద మన సేనలు మొన్న సంతృప్తికరమైన ముందంజ వేసినయి. అర్ధరాత్రి మన విమానాశ్రయాన్ని పట్టుకోవాలని శత్రువు చేసిన యత్నాలు భగ్నం చేశాం. మిట్కినా వాయవ్యాన నాంకి వైపు నంతెనపైకి రావాలని వాడు చేసిన ప్రయత్నాలు గూడా నమ్ముచేశాం. మోగాంగ్ రంగాన 22 వ బ్రిగేడు సైనికులు ముందుకు వెళ్లింది. ఇతర సేనలు మూడు శత్రుస్థావరాలను పట్టుకొన్నాయి.

ఇంఫాల్ మైదానానికి పశ్చిమాన దక్షిణాన గూడా శత్రుదాడులు పట్టిచమురు ఖర్చు భాగోతంకిందే తేలినయి. బిషన్‌పూరు ప్రాంతంలో మనపైకి దాడివచ్చిన 250 మందిని మన ఫిరంగులకు బలిఇచ్చాము. టిడ్డిం రస్తాన కూలా తీవ్రమైన దెబ్బలు కొట్టాడుగాని వాణ్ణి తిరగకొట్టేశాం. మనం గూడా విజృంభించి వాడికి నష్టాలు కలిగించాం. టామూరస్తాన గూడా బాగా మన్ని దెబ్బతీసినా వాడికే నష్టం కలిగింది. ఎన్నో శత్రు కళేబరాలను మన చేతుల్లో లెక్కపెట్టాం. ఆరఖాన్ రంగాన మాయూ శ్రేణులవద్ద ముందుకు జేరవచ్చిన శత్రు ముఠాలను మన కతఘ్నులతో విచ్ఛిన్నం చేసి పారేశాం.

విజృంభించిన తీరు

టామూ రస్తా ఆగ్నేయాన మిత్రరక్షణశ్రేణులపైకి తిన్నగా పట్టుకందామనే వచ్చేశాడు. కొన్నిస్థానాలు పట్టుకున్నాడు. గూడా: మిత్రసేనలు వూరుకోలేదు. వెల్లి శత్రువుమీద పడి కొంతమందిని చంపి మరీ వచ్చినవి. ఇక టిడ్డిం రస్తాన 88 వ మైలువద్ద మిత్ర గుర్ఖాసేనలు వున్నయి. పెద్దసేనలు దీనుకుని అక్కడా శత్రువు దాపురించాడు. తీవ్రంగా దెబ్బను కొట్టాడు. అయితే మిత్రసైనికులు, 80 మంది శత్రువుల నెత్తురు కళ్లజూచేశారు.

టిడ్డిం-సిల్చార్ రస్తాల కలయిక వద్దా ప్రత్యక్షమయ్యాడు. మిత్రస్థావరాలపై నాలుగు దరువులు తీశాడు. ఇక్కడ గూడా 250 మందిని మిత్రసైనికులు చంపేశారు. ఇంఫాల్ రంగంలో మొత్తం మీద మిత్రమండలిదే పైచెయ్యిగావుంది. కంగ్లాటాంబినుంచి శత్రువు తరుమగొట్టబడినాడు. కాని వూరుకు వుత్తరానపోయి తిష్ఠవేశాడు. వచ్చాట్లో ఇంఫాల్ చేతుల్లో పడితే తింటూ కూర్చుందామనుకున్నాడు ఎప్పటికి మల్లేనే శత్రువుపోరుతూవున్నా, ఇంఫాల్ దక్షిణానవున్న 88 వ శత్రుసేన కు ముప్పువచ్చి కూర్చుంది. అయితే మిత్రబోనులో పడకపోవచ్చుగాని యుద్ధ

(4-వ పేజీ చూడుడు)

చైనాకు గాంధిజీ ఆశీస్సులు

ప్రపంచమంతా చైనాపైకొండంత ఆశపెట్టుకున్నదని సూచన

బొంబాయి, మే 25: ఈరోజు సాయంకాలపు ప్రార్థన పూర్తిఅయిన తర్వాత, చైనా చేస్తులు అందుకుని మహాత్మాగాంధిని దర్శించారు. గాంధిజీ చైనాకు ఈ క్రింది సందేశాన్ని వ్రాసి వారికి అందజేశారు:

"చైనాకు నాహృదయపూర్వక ఆశీస్సులు. చైనాపై ప్రపంచం ఎంతో ఆశ పెట్టుకుని వున్నది. చైనాధాటిలో వ్రాయలేకపోయినందుకు నేను విచారపడుతున్నాను."

మహాత్ముడు ఫొటోగ్రాఫులపై సంతకాలు పెట్టాడు. ఈ "ఆల్బం"లో గాంధిజీ ఫొటోలు కూడా కొన్ని వున్నవి. ఈ ఫొటోగ్రాఫులను చైనావారు తమతో తీసుకుపోతున్నారు. వీరు తమతో తాము కొంత మట్టిని వసూలుచేసి హరిజనసేవికిగాను మహాత్మునికి ఇచ్చారు. సముద్రంపోటు విపరీతంగా వున్నందున శుక్రవారం, శనివారం, ఆదివారం సాయంత్రపు ప్రార్థనలు జరగవని ఈ సాయంత్రపు ప్రార్థనానంతరం ప్రకటింపబడింది.

సిస్టెర్నోపతనం ఆసన్నం

ఆక్వినో, పాంటెకోర్వో లఖాళీ

జర్మనుల సంరక్షణ శ్రేణిలో కీలకస్థానమగు సిస్టెర్నో పతనం ఆసన్నమైనది. హిట్లర్ శ్రేణి చివరకు కెనడియన్ సైనికదళాలు చొచ్చుకవచ్చినవి. పంచమసైన్య ప్రధానభాగం, ఆంజియోబీచ్‌హెడ్ బలాలు కలియడంబ్వాగా, మున్ముందు రోమునగరానికి వెళ్లే త్రోవలో పెద్ద యుద్ధాలు జరుగనున్నవనీ, అదే పరీక్షాసమయమనీ ఉభయపక్ష యుద్ధపరిశీలకుల భావన.

బల్గేరియాపై నాజీదాడి

టర్కిష్ పత్రికవార్త

సోఫియాలో అదనపు జర్మన్ సేనలు?

ఇస్తాన్‌బుల్, మే 26:

బల్గేరియాలోకి జర్మను డివిజను ఐదు మే 20 వ తేదిన వెట్టుకవచ్చినదని 'తుర్కీ' పత్రిక ప్రకటిస్తున్నది. బోజలావ్ ప్రభుత్వం రాజీనామా పెట్టగానే ఈ పని జరిగిందని వార్త. బల్గేరియను దళములు కొన్నితావులలో దండయాత్ర దివిజనులను నిరోధించినవని తెలుస్తున్నది.

"తుర్కీ, పత్రిక ప్రకటించిన పైవార్తలు మరెక్కడా ధృవపడలేదని రాయిటరు విలేఖరి వ్రాస్తున్నాడు. బల్గేరియా మంత్రి మండలి ప్రతిష్ఠంభన కొన్నిగంటలలో అంతమై పోతుందని జర్మనులు లేదిమోలో ప్రకటించినప్పటికీ, యిప్పటికీ పరిష్కారం కాకుండానే ప్రతిష్ఠంభన వున్నదని తెలుస్తున్నది.

సోఫియా (బల్గేరియా ప్రధాననగరం) లోని అదనపు జర్మనుసేనలు వెళ్లినవనీ, బాల్కాను రంగంలోని జర్మను సేనాధిపతి బల్గేరియాలోకి వెళ్లినట్లు తెలుస్తున్నదనీ ఆల్జీర్సు రేడియో ప్రకటించింది. దేశంలో ఆక్షరాజ్య విరుద్ధ భావములు గలవారని అధికారులకు తోచిన అనేకమందిని అరెస్టుచేయడమైనది.

గాంధిజీ రక్తపరీక్షకు ప్రత్యేక పరికరం

నైజాం ప్రభుత్వం పంపించింది

బొంబాయి, మే 25: గాంధిజీ రక్తాన్ని పరీక్షచేయడానికి నైజాంప్రభుత్వం ప్రత్యేక యంత్రపరికరాన్ని పంపినట్లు తెలుస్తున్నది. ఈ పరికరాన్ని ప్రయోగించే విధానం తెలిసిన ప్రత్యేక నిపుణుని సైతం నైజాంప్రభుత్వం మహాత్మునివద్దకు పంపింది. ఈ మాదిరి పరికరం ఇండియాలో మరెక్కడా లేదు.

తండ్రివద్దకు మణిలాల్ గాంధి ప్రయాణం

డర్బన్, మే 25:—మహాత్ముని కుమారుడు మణిలాల్ గాంధిగారు ("ఇండియన్ ఒపినియన్" పత్రిక ఎడిటర్) తండ్రిని చూడడానికై త్వరలో భారతదేశానికి ప్రయాణం కాబోతున్నారు. ప్రయాణానికి తగిన ఏర్పాట్లన్నీ జరుగుతున్నవి కాని, ఇంకా పూర్తికాలేదు.

పార్లమెంటరీ సెక్రటరీ రాజీనామా

కలకత్తా, మే 25: ఇప్పుడు బెంగాలు ఎసెంబ్లీలో చర్చింపబడుచున్న బెంగాలు సెకండరీ ఎడ్యుకేషను బిల్లు సమస్యపై బెంగాల్ ప్రభుత్వ పార్లమెంటరీ కార్యదర్శి అయిన చంద్రకుమార్ గారు రాజీనామానిచ్చారని తెలియుచున్నది. ఆ. ప్రె.

ఇండియాలో సెన్సార్ విధానం

కామన్సుసభలో ఎమెరీ సమాధానాలు

లండన్, మే 25:— భారతదేశంనుంచి వచ్చే పత్రికా ప్రకటనలపై అమలుపడుతున్న సెన్సార్ విధానాన్ని గురించి తెలుసుకోడానికి ఇండియాప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుచున్నానని ఎమెరీమంత్రి కామన్సుసభలో తెలియజేశాడు. ఈ సెన్సార్‌షిప్ నిబంధనలను గురించి త్వరలో తానొక ప్రకటన చేయాలని ఆశిస్తున్నట్లుకూడ ఇండియామంత్రి అన్నాడు.

కార్మికసభ్యుడు విలియం డోబీ వేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఎమెరీ పైవిషయాన్ని తెలియజేశాడు. "రైనాల్డస్ న్యూస్" ప్రత్యేక విలేఖరి డి. వి. తెమాంకర్ ఇండియానుంచి పంపిన వార్తపై రాజకీయ సెన్సార్ విధానాన్ని భారత ప్రభుత్వం అమలుపరచినందుకు, ఆ పత్రిక ఎడిటర్ బ్రిటిషు ప్రభుత్వానికి తన ఆక్షేపణను తెలియజేశాడు. ఈ ఆక్షేపణను గురించి ఇండియామంత్రి ఆలోచించాడా అనీ, ఇకమీద ఇట్టి సెన్సార్ నిబంధనలు అడ్డుపడకుండా చూస్తారా అనీ విలియం డోబీ ఎమెరీని ప్రశ్నించాడు.

"రైనాల్డస్ న్యూస్"లో మే 23 వ తేదీన పడిన వ్యాసాన్ని గురించి డోబీ ముచ్చటిస్తున్నట్లు తాను గ్రహిస్తున్నానని ఎమెరీ జెప్పాడు.

సోషెన్సన్ (కార్మిక): భారతదేశం నుంచి ఇక్కడికి వచ్చిన ఒక ప్రకటనలో "ఆకలి" అనే మాటను సెన్సారు అధికారులు తీసివేశారు కదా?

ఎమెరీ: అదే "రైనాల్డస్ న్యూస్" పత్రికకు వచ్చినవార్త.

టామ్ బ్రౌన్ (కార్మిక) ప్రస్తుతం అమలుపరుస్తున్న సెన్సార్‌షిప్ నిర్బంధాలు భారతీయులలో తీవ్రఅసంతృప్తి కలిగిస్తున్నవని ఎమెరీకి తెలుసునా?

ఎమెరీ: ఇండియాప్రభుత్వం సెన్సార్‌షిప్‌ను ఏవిధంగా అమలుపరుస్తున్నదీ ఇదివరకు ఒకసారి తెలియజేశాను.

వార్డుకన్యా (కన్సర్వేటివ్) ఉత్తరాలపై అమలుజరుగుతున్న సెన్సార్ విధానాన్ని గురించి కూడా విచారిస్తున్నారా?

ఎమెరీ: ఈ విషయాన్ని గురించి కూడా ఇండియాప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నవి.

డిబెగ్గ(స్వతంత్ర) సెన్సార్‌షిప్ కారణంగా బ్రిటిషువారు భారతదేశ క్షేమపరిస్థితిని గురించి పూర్తిగా తెలుసుకోడానికి విఘ్నకలిగిపోతున్నది కదా?

ఎమెరీ: నా ఉత్తరానికి జవాబు వస్తేనేగాని, ఈ విషయమై నేనేమీ చెప్పజేను.

క్షేమనివారణ సంఘం

లిప్సన్ (స్వతంత్ర): బెంగాలులో తిరిగి క్షేమపరిస్థితి ఏర్పడకుండా ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటున్నది?

ఎమెరీ: ఏప్రిల్ 6 వ తేదీన నేను ఇచ్చిన సమాధానాన్ని చూడండి.

లాస్ట్రస్ (కన్సర్వేటివ్): జనాభా ఒత్తిడినిగురించీ, ఆహారధాన్యాల సరఫరాను గురించీ, ఉత్పత్తిని గురించీ విచారించడానికి ప్రత్యేకసంఘాన్ని నియమిస్తారా?

ఎమెరీ: క్షేమ పరిస్థితులను విచారణ చేసే ఉద్దేశం వున్నట్లు ఇండియాప్రభుత్వం ఇదివరకే ప్రకటించిందనుకుంటాను.

గాంధి జిన్నాల మధ్య సమ్రాయబారం?

కాశ్మీరప్రయాణంలోని ఆంతర్యం ఏమిటి?

లాహోరు, మే 23:

సర్ తేజబహదూర్ సప్రూగారు ఇక్కడికి మూడురోజులక్రితం వచ్చారనే వార్తను అతి రహస్యంగా వుంచారు. వీరు ఇక్కడ మూడురోజులపాటు వుండి ఈరోజే కాశ్మీరానికి ప్రయాణమైవెళ్లారు.

కాంగ్రెసు, లీగ్ రాజీకోసం జనాబ్ జిన్నాగారు గాంధిజీని కలుసుకుని సంప్రతించేటట్లు సర్ సప్రూగారు పనిచేస్తారని సర్ తేజబహదూర్ సప్రూతో సన్నిహిత సంబంధం వున్న వ్యక్తులు తెలియజేస్తున్నారు.

రాష్ట్రాలలో గవర్నర్ల ప్రభుత్వాలు అంతం కావాలనీ, కేంద్రంలోను రాష్ట్రాలలోను జాతీయప్రభుత్వాలు ఏర్పడాలనీ, సప్రూగారు వైస్రాయికి ఒకవిజ్ఞప్తిని పంపించారు. ఈ విజ్ఞప్తిపట్ల జిన్నాగారి ఆమోదాన్నికూడా పొందుదామనే ఉద్దేశంతో సర్ సప్రూగారు కాశ్మీరం వెళ్లి వుంటారేమో నని మరొక ఊహ.

(బొంబాయి క్రానికల్‌నుంచి)

కుమారుడికి అస్వస్థతవల్లనా?

ప్యారీలాల్ వివరణ

బొంబాయి, మే 25:

"అన్ని ఉత్తరాలు మామూలు ధోరణిలోనే వున్నవనిమాత్రం తెలియజేయగలుగుతున్నాను" అని రైట్ ఆనరబుల్ జయకర్‌గారికి, పండిట్ మదనమోహన మాలవ్యాగారికి, రైట్ ఆనరబుల్ శ్రీనివాస శాస్త్రిగారికి, సర్ సప్రూగారికి గాంధిజీవ్రాసిన లేఖలలోని ఏయే విషయాలు వున్నవని యునైటెడ్ ప్రెస్ విలేఖరి ప్రశ్నించగా ప్యారీలాల్ గారు సమాధానం చెప్పారు.

ప్రస్తుతం జిన్నాగారు కాశ్మీరంలో వున్నారుకదా, సర్ తేజ్ బహదూర్ సప్రూగారుకూడా కాశ్మీరానికి వెళ్లడంలో ఏదైనా ప్రాధాన్యంవున్నదా అని ప్రశ్నించగా ప్యారీలాల్‌గారు ఇలా సమాధానం చెప్పారు.

"కుమారుడికి అస్వస్థతగా వున్నదనీ, వైద్యుల సలహాపై సర్ సప్రూగారు కాశ్మీరానికి వెళ్లారనిమాత్రమే నాకు తెలుసు."

న్యూయార్కు, మే 26:

3000 గజాల రంగంలో కెనడా దళాలు చొచ్చుకవచ్చడంతో హిట్లర్ లైన్ చివరకు అని వచ్చి చేరినది. మెల్ఫా నదిమీదకు మిత్రబలములు వేగంగా పురోగమించేసరికి, అక్కడి జర్మన్ బలములలో చీకాకు ఏర్పడి, అని అక్కడనుంచి మరలిపోయినవి. పీడ్‌మాంట్‌లో జర్మను పారషూట్ దళాలు కొండలలోని సైన్యాలు తీవ్రంగానిరోధం సాగిస్తున్నవి. సిస్టెర్నాకు దక్షిణాన, పడమట, తూర్పున పంచమ సైన్యబలము లున్నవి. లారిల్లా ఆక్రమణ పూర్తి అయింది. సిస్టెర్నా ఆక్రమణే తరువాయి.

సిస్టెర్నా మధ్యభాగంలో ఇంకా నిరోధం సాగించే జర్మను దళములతో పోరు సాగుతున్నది. క్రమంగా ఆ భాగం జర్మనుదళ నిశ్శేషం అవుతున్నదని ఆంజియో బీచ్‌హెడ్ నుండి అసోసియేటెడ్ ప్రెసు విలేఖరి వ్రాస్తున్నాడు.

సిస్టెర్నో పతనం ఆసన్నమని రాయిటర్ ప్రత్యేక విలేఖరి అభిప్రాయం. జర్మన్ బీచ్ హెడ్ రక్షణశ్రేణిలో సిస్టెర్నో కీలకప్రదేశం.

4 వ పేజీ చూడుడు

స్పీకరుదండం ఎత్తుకొనిపోయారు

బెంగాలు అసెంబ్లీలో కల్లోలం

కలకత్తా, మే 25: స్పీకరు బల్లమీద యుండిన స్పీకరు దండమును బెంగాలు అసెంబ్లీ హాలునుండి ఒక ప్రతిపక్షసభ్యుడు ఎత్తుకొనిపోవడం యీ వారి జరిగింది. సెకండరీ విద్యావిధానం బిల్లుపై రెండో మారు చర్చ యీదినం జరిగినపుడు సభలో కల్లోలము ఎక్కువై తుదకు యీరీతిగా స్పీకరు దండమును బయటికి తీసుకుపోవడం తట్టుకోలేనని.

బెంగాలు గవర్నరు ఆర్. జి. కేసీ గారు అసెంబ్లీకి హాజరై ఒక గంటసేపు చర్చలు విన్నారు. అ. ప్రె.

సర్వజన స్వాతంత్ర్యమే ప్రజాస్వామ్య సూత్రం

బ్రిటను కర్తవ్యం: గ్రీన్‌వుడ్‌గారి హెచ్చరిక

కామన్సులో విదేశాంగవ్యవహారాల చర్చ

లండను, మే 25:

నేడు కామన్సు సభలో విదేశాంగ వ్యవహారముల గూర్చిన చర్చ తిరిగి రెండవ దినము సాగింపబడెను.

కార్మికపక్షపు డిప్యూటీ నాయకుడగు అర్థరు గ్రీనువుడ్ నేటి చర్చను ప్రారంభిస్తూ యిట్లా అన్నారు:—

బ్రిటిషు సామ్రాజ్యములో చేరి వివిధ రాజ్యములన్నియు ఉమ్మడిసంకల్పముతో వ్యవహరించుటవల్లనే బ్రిటిషు సామ్రాజ్యము బలిష్ఠముగా నుండగలదు. ఈ మహాసంగ్రామంలో చేరియున్న రాజ్యములలో మనమే యుద్ధమును ప్రకటించి కయ్యమునకు ఉపక్రమించి యున్నాము. మన అధినివేశరాజ్యాలు మనతోబాటు యుద్ధమునకు దిగునా లేదా యను విషయములో మన కట్టి సందేహమున్నూ కలుగలేదు. బ్రిటనుతో చేరి యుద్ధమునకు దిగుటవల్ల కొన్ని యితర రాజ్యాలు అవి జర్మనుల కర్తవ్యమునకు పాల్పడి జర్మనులచే నడిపింపబడుచున్నవి. అట్టి శత్రుపీడిత రాజ్యాలకు ముక్తి కలుగజేయవలసిన బాధ్యత మనకుంటున్నది. ఇతర రాజ్యాల సాంతప్రభుత్వ వ్యవహార పద్ధతులయందు బ్రిటను జోక్యము కలుగజేసికొనరాదనే ధర్మసూత్రము నాకు మంచిదే. కాని, కొన్ని రాజ్యాలలో ఫాసిస్టుల తత్వం కొన్ని విషయములలో ప్రత్యేక్షమవుతోంది. అట్టి దుష్టశక్తులను మనం అణచివేయవలెను. యీ దుష్టులను ద్వేషిస్తూ కొన్ని రాజ్యాలలో పట్టుములు అమలుపరచబడియున్నవి. అట్టి విద్వేష

2 వ పేజీ చూడుడు

రైలుబండ్ల కప్పుమీద ప్రయాణం

పాట్నా, మే 25: రైలుపెట్టెలలో ఏమాత్రం కూడా స్థలం దొరకని కారణంచేత ముఖ్యంగా గంగానది ఉత్తరప్రదేశాలలో రైలుప్రయాణికులు రైలుపెట్టెల పైకప్పుమీద కూర్చొని అపాయానికి గురిఅయ్యే స్థితిలో ప్రయాణం చేయడం కొత్త అలవాటుగా నున్నది.

ఇ. ఐ. రైల్వేలో గత రెండు మాసాలలో సంభవించిన దాదాపు యాభైకిపైగా ప్రమాదాలు యీకీతిని రైళ్లపై కప్పుమీద ప్రయాణం చేయుటల్ల జరిగినవి. ఆలా సంభవించిన ప్రమాదాలలో కొందరు చనిపోయారు. రైలుపెట్టెల మెట్లమీద నిలిచి ప్రయాణంచేసిన కారణమున 40 ప్రమాదాలకుపైగా యిదేకాలమున సంభవించెను. హిందువుల వివాహాలకాలం అగుటవల్ల రైళ్లలో యీలా జనసమర్థం అతి ఎక్కువగా నుండినది. అ. ప్రె.

లండను, మే 24:

యుద్ధానంతరం బలసరాజ్యాలు, ఇండియానూ మాడటానికి జార్జి రాజు, రాణి బయలుదేరతారన్న వార్త పట్టి కట్టుకథ అని తేలింది.

బల్గేరియా పాలనాధికారం

జర్మను సైన్యవశముకానున్నది

ఇస్తాన్బుల్, మే 26: నాలుగు రోజులక్రితం బోజిలోవు ప్రభుత్వం రాజీనామా నిచ్చినందున బల్గేరియా పరిపాలనాధికారమును జర్మను సైన్యం తీసుకొనుచున్నదని "లాటర్కీ" అనే పత్రిక వెల్లడించినది.

బల్గేరియనుల ఆందోళన

లండను, మే 26: తమదేశమున సైన్య సమీకరణకార్యమును వెంటనే మానివేసి, జర్మనీతో సంబంధం త్రెంచుకోవాలని మూడువేల బల్గేరియనులు స్ట్రిమా అను బల్గేరియాపట్టణంలో ఆందోళన చేశారని సోవియటు వార్తాసంఘం దెలుపుచున్నది. అనేకులు అరెస్టుగావింపబడిరని కూడా ఆ వార్త తెలిపెను. రాయిటర్.

స్టాక్‌హోం, మే 25:

బల్గేరియా ప్రజలలో రష్యాపట్ల సానుభూతిభావం అధికంగ వ్యాపించియున్నదనియు, రష్యాసేనలు బల్గేరియాపై దండయాత్ర ప్రారంభించిన రష్యాసేనలప ప్రజలు అన్నివిధములతోడ్పడ గలరనియు ఇందులకుగాను రహస్యసంఘాలు స్థాపింపబడి పనిచేయుచున్నవి. రెండుసంవత్సరముల కాలం బల్గేరియా జర్మని ఆస్ట్రేలియా ల లోనుండి ఇచ్చటికి తిరిగివచ్చిన ఒక స్వీడనుపౌరుడు తెలుపుచున్నాడు.

ఇస్తాన్బుల్, మే 26: నాలుగు రోజులక్రితం బోజిలోవు ప్రభుత్వం రాజీనామా నిచ్చినందున బల్గేరియా పరిపాలనాధికారమును జర్మను సైన్యం తీసుకొనుచున్నదని "లాటర్కీ" అనే పత్రిక వెల్లడించినది.

మద్రాసు వెల్లింగ్టనులో
విడుదలకై నిరీక్షింపుడు
1944 మహోజ్వలమైన పౌరాణిక చిత్రము
గరుడ గర్వభంగము
(తెలుగు)
గగ్గయ్య భానుమతి
రామకృష్ణశాస్త్రి మండవల్లి శాండో
తదితర సుప్రసిద్ధ నటీనటులు
పాల్గొన్న చిత్రము
భారతి ఫిలిమ్సు రిలీజు.

EDUCATIONAL

బుషివాలి పాఠశాల

6-14 సంవత్సరాల బాల, బాలికలకు నివాసపు పాఠశాల. జూన్ 16 వ తేదీన తెరువబడును. తెలుగు, ఆరవములద్వారా బోధించబడును. బాలికలకు ప్రత్యేకంగా సంగీతము, బాలురకు వర్కుషాపు పని నేర్పబడును.

అడ్మిషనులకు యిప్పటినుంచే దరఖాస్తులు పెట్టుకొనవచ్చును.

ప్రిన్సిపాల్, రిషివాలీపోస్టు.

కావలెను

యలమంచిలి కో-ఆపరేటివు

స్టోర్సులో ఒక మేనేజరు, ఒక ఎక్కౌంటెంటు లే 1-7-44 దీ నుండి కావలెను. దరఖాస్తులు తే 15-6-44 దీ లోగా అందజేయవలెను. దరఖాస్తుదారు తన దరఖాస్తులో తన పూర్తి వివరములన్నూ తాను కోరే జీతమున్ను తెలుపవలెను.

ప్రెసిడెంటు,
కో-ఆపరేటివు స్టోర్సు,
యలమంచిలి (విశాఖపట్నం జిల్లా).

వేలము నోటీసు

విజయనగరం సంస్థానం చీపురుపల్లి తాణా పాతకుంకాం, కొత్తకుంకాం

గ్రామములలోని సుమారు యా॥ 94-00 లు పర్మితిగల బంజరుభూములు పాగుహక్కు ప్రీమియమునకు శ్రీ విజయనగరం ఎస్టేటు కలెక్టరు వారిచే, చీపురుపల్లి మకాంలో 2-6-44 దీని మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగముగా యాలం వేయబడును. పూర్తి వివరములకు చీపురుపల్లి తాణా అమీనుగారికివ్రాసిన తెలియగలవు.

యాలంభూముల వివరం

పాతకుంకాం. యా॥ 72-78 సెంట్లు బంజరు.
కొత్తకుంకాం. యా॥ 21-27 సెంట్లు బంజరు.

(సం) కె. యన్. అనంతరామన్,
ఐ. సి. యస్. ఎస్టేటు కలెక్టర్. 18-5-44.

టెండరు నోటీసు

తూర్పుగోదావరి జిల్లాబోర్డు

యాజమాన్యములో యున్న పిఠాపురం లోకల్ ఫండు ఆస్పత్రికి ది 31-8-45 సం॥రం తేదీ వరకు కావలసిన ఆహార పదార్థములు సప్లయిచేయుటకుగాను సీలుచేసిన టెండర్లు ది 10-6-44 సం॥రం తేదీ మధ్యాహ్నం 4 గంటలు లోపుగా కాకినాడ జిల్లా బోర్డు ఆఫీసులో సెక్రటరీగారిచే తీసుకొనబడును. టెండరునకు ప్రథమ ధరావతు రు 25 లు. కావలసిన సరుకుల మొత్తం ఖరీదు చూచి టెండరు అంగీకరించబడును.

టెండరు నోటీసు కావలసిన సరకుల వివరములకు తూర్పుగోదావరి జిల్లాబోర్డు ఆఫీసుకుగాని, పిఠాపురం లోకల్ ఫండు ఆస్పత్రి మెడికలు ఆఫీసరుకుగాని దరఖాస్తు చేయవలయును. సదరు టెండర్లు జిల్లాబోర్డు ఆఫీసులోగాని లేక ప్రసిడెంటుగారి మకాంలోగాని ది 12-6-44 తేదీని ప్రసిడెంటుగారిచే గాని, వారివల్ల అధికారం పొందినవారిచే గాని విప్పబడును. సదరు టెండర్లు బోర్డు వారిచే ఆమోదింపబడును.

(సం.) బి. బి. సర్వారాయుడు,
ప్రెసిడెంటు.
తూర్పుగోదావరి జిల్లాబోర్డు ఆఫీసు
కాకినాడ 28-5-44.

ప్రకటన

మద్రాసు పబ్లికు హెల్త్ ఆక్టు

117 వ సెక్షను ప్రకారము యాత్రికుల పన్నున్నూ, సదరు ఆక్టు 118 సెక్షను ప్రకారం టోల్సున్నూ గవర్నేశ్వరం పంచాయతీబోర్డు ఆవరణలో వసూలు చేసుకునే హక్కు ది. 27-5-1944 సం॥రం. తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు రాజమండ్రి సెక్షను ఆఫీసరు ఆఫీసులో తూర్పుగోదావరి జిల్లాబోర్డు ప్రసిడెంటుగారిచే గాని వారిచే అధికారంపొందిన వారిచే గాని బహిరంగముగా వేలము వేయబడును.

మరియు పైన ఉదహరించిన సెక్షన్ల ప్రకారం యాత్రికులపన్నున్నూ టోల్సున్నూ కోటిపల్లి ముక్తేశ్వరం ఆవరణలలో వసూలుచేసుకొనే హక్కు ది 28-5-44 తేదీ మధ్యాహ్నం 5 గంటలకు తూర్పుగోదావరి జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారిచే గాని వారిచే అధికారము పొందినవారిచే గాని కోటిపల్లి బోర్డు ఎలిమెంటరీస్కూలులో వేలము వేయబడును.

పూర్తి వివరములు పబ్లిక్ నోటిఫికేషన్లు జిల్లాబోర్డు ఆఫీసులోగాని, లేక జిల్లాబోర్డు యింజనీరు, అసిస్టెంటు యింజనీర్లు ఆఫీసులలోగాని, ఓవర్సీర్ల ఆఫీసులలోగాని పుచితముగా పొందవచ్చును.

తూ॥గో॥ జిల్లాబోర్డు ఆఫీసు, కాకినాడ ది 25-5-1944.
బి. బి. సర్వారాయుడు,
తూర్పుగోదావరి జిల్లాబోర్డు ప్రెసిడెంటు.

గంటల పంచాంగం

తారణ సం॥ జ్యేష్ఠ శు॥ పంచమి
1944 సం॥ మే 27 శనివారం
శ॥ పం ప 12.53 పుష్య రా 8.30 వర్జ్యం లేదు
శు॥ షష్ఠి మే 28 ఆదివారం
ఆ॥ మ ప 2 21 ఆశ్రే రా 10-42 వర్జ్యం ప 10-29 మొ 12-14 కు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ జ్యేష్ఠ శు॥ పంచమి శనివారము

ప్రపంచ ఆర్థిక నిధి

ప్రపంచ ఆర్థికనిధినిర్మాణమును గురించి చర్చించు అంతర్జాతీయ సమావేశమున పాల్గొనుటకు భారత ప్రభుత్వ మపుడే సంసిద్ధమగుచున్నది. ఈ సమావేశమెపుడు జరుగునదియు, ఇంకను అనిశ్చయముగనేయున్నను, భారత ప్రభుత్వము మాత్రము, తాను పంపవలసిన ప్రతినిధివర్గమునుగూడ నిశ్చయించుకొనినది. ప్రపంచ ఆర్థికనిధి నెలకొల్పబడుచో, వివిధ దేశముల భావి ఆర్థికసంబంధములు చాలవరకు దానిపైననే ఆధారపడియుండును. అందుచే నిట్టి సమావేశమున భారతదేశముగూడ పాల్గొని, తన యోగక్షేమముల భద్రపరచుకొను టెంత ఆవశ్యకమో వేరుగ చెప్పనక్కర లేదు.

స్వతంత్ర మగు భారతజాతీయ ప్రభుత్వ మున్నచో, దేశీయార్థిక స్థితికి ప్రాణతుల్యము లగు నిట్టి సమస్యలయందు సంపూర్ణమగు ప్రజావిశ్వాసముతో వ్యవహరింప గల్గి యుండెడిది. అట్టిది లేకపోవుట భారతీయుల దురదృష్టము. నేటి భారత ప్రభుత్వము, బ్రిటిషు ప్రభుత్వమునకు 'సబార్డి' నేటు ఉద్యోగశాఖగ మాత్రమే వ్యవహరించుచున్నది. అందుచే, ఈ ప్రభుత్వము గాని, వీరు పంపు ప్రతినిధులు గాని, బ్రిటను-భారతదేశముల ప్రయోజనములకు వైరుధ్యమేర్పడినపుడు, ఈ దేశపు ప్రయోజనముల సాధించుటకు స్వతంత్రముగ నిలచి ఎంతవరకు పోరగలరు, ఎంతవరకు దానిని సంరక్షింపగలరు? అను విషయముల శంకించుటయం దసహజమగున దెద్దియును లేదు.

ప్రపంచ ఆర్థికనిధి నిర్మాణమునకు అమెరికావారు "వైట్" ప్రణాళికను, బ్రిటిషువారు "కీన్సు" ప్రణాళికను ప్రకటించినాటి నుండి ఆ రెండు దేశములందును చెలరేగిన చర్చలను, ఇటీవల ప్రకటింపబడిన నూతన ప్రణాళికయందు గావింపబడిన సవరణలను గాంచినయెడల, భారతీయుల శంకలు నిరాధారమని యెవరు గాని చెప్పజాలరు. అంతర్జాతీయ చలామణీగ నుపయోగపడుటకు ప్రపంచ ఆర్థికనిధివారొకబంగారు నాణెమును యేర్పరుపవలెననియు, ఆ నాణెమునకు సభ్యదేశములోని చలామణికిని గల మారకపు రేటును గూడ మొదటనే నిర్ణయింపవలెననియు, దరిమిలాను, నిధి వారి సమ్మతి లేకుండ నా రేటును మార్చరాదనియు "వైట్" ప్రణాళికయందు సూచించియుండిరి. తగినంత విదేశీయ చలామణీ లేనిచే విదేశీయ వాణిజ్యాభివృద్ధికి చిక్కుపడుచున్న దేశమునకు పరపతి సౌకర్యములను, విదేశముల చలామణిలో విశేషమగు మొత్తములనిలువచేసుకొనియున్న దేశముల కాసొమ్ము సులభముగ లభ్యమగునటుల చేయుటకు అవసరమగు సౌకర్యములను కల్గించుటకును గూడ తగు సూచన లా ప్రణాళికయందు గలవు. ప్రస్తుతము ఆర్థికముగ దిగబడిపోయి యున్న ఇంగ్లాండున కివి రుచింపలేదు. ఆ యేర్పాటుల నంగీకరించుచో, తమ దేశము, వేగముగ తిరిగి కోలుకొనలేదని ఆంగ్ల వర్తకుల భయము. అందుచే వారు తమ దేశీయావశ్యకతల ననుసరించి, మారకపు రేటును మార్చుకొనుటకు అవకాశముండవలె ననియు, తామితరుల కొసగవలసిన బాకీలకును ఈ నిధికిని ఏ విధ మగు సంబంధము నుండరాదనియు ఆక్షేపించుచుండిరి. అందుచే అమెరికా ఈ విషయమై తన వైఖరిని మార్చుకొని తుదకు బ్రిటిషు సూచనల నంగీకరింపక తప్పినదిగాదు.

ఈ మార్పుల ఫలితము భారతదేశమునకు చాల నష్టకరముగ నుండు ననుటకు సందియము లేదు. భారతదేశ రూపాయి నాణెము, అంతర్జాతీయ నిధి వారి చలామణీలో ముడిపెట్టబడిన యెడల, బ్రిటిషువారి స్టర్లింగు నాణెముతో నిపుడున్న ముడి సడలి యుండెడిది. చలామణీ నిర్ణయములద్వారా భారతదేశ మిపుడు అనుభవించుచున్న ఆర్థికదాస్యము కొంతవరకైన తప్పియుండెడిది. కొత్త ప్రణాళికయందలి యేర్పాటుల ప్రకారము, స్టర్లింగు-రూపాయి మారకపు "ముడి" యథాపూర్వముగనే సాగవచ్చును. సాధారణ లావాదేవీలు తప్ప, అంతర్జాతీయ ఋణములు, వాసితీర్మానపు పర్పాటులు ఈ నిధి పరిశీలననుండి తొలగించుట కూడ భారతదేశమునకు నష్టకరము. ఆంగ్లదేశ మిపుడీదేశమునకు పౌ. 150 కోట్లవరకు ఋణపడియున్నది. ఈ మొత్తమునంతను భారతదేశము త్వరితముగవసూలు చేసుకొనుటకు గాని ఇతర దేశములలో వెచ్చించి తనకు గావలసిన సామగ్రిని తెచ్చుకొని తనఆర్థికాభివృద్ధికి వినియోగించుకొనుటకు గాని కొత్త ప్రణాళికక్రింద యెక్కువ అవకాశము లేదు.

కొత్త ప్రణాళికయందలి యేర్పాటులు అనంతమగు సామ్రాజ్యము గల ఇంగ్లాండునకును, అపారమగు ఆర్థిక సంపత్తిగల అమెరికాకును అనుకూలముగనున్నవేగాని, ఇండియా వంటి పాలితదేశములకు గాని, పారిశ్రామికముగ వెనుకబడియున్న ఇతర దేశములకు గాని అంతగ తోడ్పడునటులు లేవు. ఈ ప్రపంచ ఆర్థికనిధి, అంతర్జాతీయ వాణిజ్యపు పోటీలను తొలగించి, ప్రతిదేశమును సంపూర్ణమగు ఆర్థికాభివృద్ధిని పొందుట కుపకరింపవలెనన్నచో, కొత్త ప్రణాళికలయందలి సూచనల చాలవరకు మార్పు చెందవలసియున్నది.

దళాలుగారు కార్యవర్గసభ్యత్వ మంగీకరించిరి

న్యూఢిల్లీ, మే 24:

రాజప్రతినిధి కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా నుండవలసినదని సర్ ఆర్దిషీర్ దళాలుగారిని కోరినయెడల, యుద్ధానంతర పునర్నిర్మాణ శాఖ సభ్యుడుగా నుండుటకు సర్ దళాలుగారంగీకరించిరనియు సూత్రరీతిగా తెలిసినది. ఇందు విషయమై రాబోవు వారమున, బహుశః జూను 1 వ తేదీన ప్రకటన జరుగునని అనుకొనుచున్నారు. జూలైలోగాని, అంతకు పూర్వముగాని దళాలుగారు ఉద్యోగములో చేరవచ్చును. స్వ. బి.

కామన్సులో చర్చ

1-వ పేజీ తరువాయి

శాసనములు ఆ రాజ్యాలలో లేకుండా చెయ్యాలి. ఈ సందర్భములో నేను పాలస్తీనా దేశమునకు సంబంధించిన వ్యవహార సమస్యలను చర్చింప దలుచుకోలేదు. కాని, ఒక్క మాట చెప్పవలసియున్నది. ఏ జాతివారైనా సరే, ప్రజల కందరకును సమాన హక్కు స్వాతంత్ర్యములు ఉండాలి.

అంతర్జాతీయ సహకారము మున్ముందు చాలా అవసరము. అమెరికా, ఇంగ్లండు, రష్యాలు మాత్రమే అంతర్జాతీయ వ్యవహారములందు ప్రాబల్యము వహించడం మంచిది కాదు. చీనాకూడా యీ అంతర్జాతీయ మండలియందు చేరి వ్యవహరించుటకు అవకాశమును కలుగచెయ్యాలి. దూరప్రాచ్య యుద్ధరంగములనుగూర్చి చర్చిలుగారు తమ ఉపన్యాసములో చర్చించకపోవడం విషాదకరం. యుద్ధానంతరం లోకశాంతిరక్షణకొరకై అఖిల ప్రపంచ సంస్థయొకటి యుండవలెనని చర్చిలుగారు సూచించారు. కాని ఆ సంస్థయొక్క స్వభావలక్షణములను వివరంగా వారు విశదీకరించలేదు. అఖిల ప్రపంచ శాంతి రక్షణమండలి యనేది, మూడు లేక నాలుగు పెద్దరాజ్యాలమాత్రమే నడిపించే టటువంటిసంస్థగా నుండుటకు వీలులేదు

యుద్ధానంతరం అన్ని రాజ్యాలకు కావలసిన ముఖ్యమైన ఆహార వస్తువులను సమృద్ధిగా సప్లయి చేయవలసియున్నది. మనమట్టుకు మనము అన్నవస్త్ర లోపం లేకుండా కాలక్షేపం చేయవచ్చు. కాని, మిగిలిన మానవకోటి యాపత్తూ దారిద్ర్యములో మునిగియుండుట న్యాయసమ్మతం కాదు.

సర్ జాన్ వార్డ్లా మిల్న్

జర్మనీకి గూడా యుద్ధానంతరం సుఖముగా జీవించే అవకాశం కల్పించాలి జర్మనులు అనేక అద్భుత ప్రకృతిశాస్త్ర రహస్యశిక్షణములను సాధించియున్నారు జర్మనులు కనిపెట్టిన భౌతికశాస్త్ర సంపద లోకానికి కావాలి. కాని, జర్మను జాతియందున్న అధర్మ దౌర్జన్య తత్వాన్ని రూపుమాపవలెను.

సర్ ఎడ్వర్డు గ్రిగ్గుగారు

కన్సర్వేటివుపక్ష సభ్యులైన గ్రిగ్గుగారిట్లు చెప్పిరి:—

హాలెండు, బెల్జియం మొదలైన యితర రాజ్యాల స్వతంత్రపక్ష ప్రభుత్వములు ప్రస్తుతము ఏ రీతిగా ఆయారాజ్యాలకు చెందిన తాత్కాలిక ప్రభుత్వములుగా పరిగణింపబడినవో స్వతంత్ర ఫ్రెంచిప్రభుత్వమును కూడా ఫ్రాన్సుయొక్క తాత్కాలిక ప్రభుత్వముగా మనము అంగీకరించాలి. అవిధంగా అంగీకరించకపోవుట ఫ్రాన్సు వంటి గొప్పదేశానికి అపచారము చేసినట్లగును.

మాండరుగారు

లిబరలు పక్షమునకు చెందిన మాండరుగారిట్లు చెప్పిరి:—

యుద్ధానంతరం మిత్రరాజ్యాలన్నియు కలిసి ప్రపంచశాంతిరక్షణకు సమష్టి బాధ్యత వహింపవలసియున్నది. కాని, యీ వ్యవహారవిషయములో చిన్నచిన్న మిత్రరాజ్యాలను మనము సరకుగొనుట లేదనియు ఆ చిన్న మిత్రరాజ్యాలతో మనము సంప్రతించుట లేదనియు ఆ మిత్రరాజ్యాల వారిలో ఒకభావము ప్రబలియున్నది.

ఎమ్మాన్యుయల్ షిన్వెలుగారు

కార్మికపక్ష సభ్యులగు షిన్వెలుగారిట్లు చెప్పిరి:—

నానాజాతిసమితి ఉన్నందువల్ల యీ సంగ్రామం రాకుండా నివారింప లేకపోయింది. లోకశాంతి రక్షణకు ధర్మకర్తలుగా నుండి పనిచేయ దలంచిన రాజ్యాలవారు కొంత త్యాగం చెయ్యాలి. ఫ్రాన్సు తన విమోచనకొరకై మన సహాయం కోరుచున్నది. అట్టిసహాయం మనము చేయవలసి యున్నది.

రష్యా విషయములో మనమెట్టి ప్రతికూల భావమును చూపరాదు.

హోరూరు బెలీషాగారు

ఇదివరలో బ్రిటిష్ విమాన శాఖా మంత్రిగా పనిచేసినట్టియు స్వతంత్ర పక్షసభ్యుడైనట్టియు హోరూరు బెలీషాగారిట్లు చెప్పిరి:—

లోకశాంతి రక్షణకొరకైన అఖిల ప్రపంచ సంస్థ లోకం శాంతంగా ఉన్నంతకాలమూ బాగానే పనిచేస్తుంది. కాని, తీవ్రదారుణ పరిస్థితివచ్చినప్పుడు ఆ శాంతి రక్షణ సంస్థ నిరుపయోగమై పోతుంది.

ఇంగ్లాండుకు చేరువలో ఉన్న యూరోపియను రాజ్యాల ప్రాంతములైనప్పటికి ఒక కేంద్రమండలి ప్రభుత్వాధికారం క్రింద ఉంచాలి. యూరోపుఖండంలోని వివిధరాజ్యాలను ఏకంచేసే టటువంటి రైలుమార్గములను హిట్లరు నిర్మాణంచేసి యూరోపు ఖండము నంతను తన గుప్పెటయోజనార్థం సంపుటీకరించాడు. రేషియాలు, తంతితపాలా సర్వీసుకూడా యూరోపుఖండమంతటను ఏకాంపముగా హిట్లరు ఏర్పాటుచేసి నిర్వహిస్తున్నాడు కాని, తన దుస్సంకల్పముల నెరవేర్చుకొనుటకై యూరోపు హిట్లరుయాధీనంగా ఒక్కరాజ్యకూటంగా బంధించిఉంచాడు. ఈ యూరోపు రాజ్యాలన్నింటిని మన శిష్ట బలముచేత మన మిప్పుడు విమోచింపదలచియున్నాము కనుక, యూరోపును మన ముకూడా ఏకముఖంగా వ్యవహరించేటట్లు చేయుటకై హిట్లరు కల్పించిన యీసమష్టి పదుపాయములను సత్ప్రయోజనములకై సత్సంకల్పముతో పద్ధతి యోగము చేయవలెను. ఆ విధంగా యూరోపు ఖండమును మనము బందోబస్తుచేస్తే మూడోప్రపంచసంగ్రామం సంభవింపకుండా నివారింపగలము.

కర్నలు వాల్టరు ఎలియటుగారు

కన్సర్వేటివు సభ్యులగు ఎలియటుగారిట్లు చెప్పిరి.

రష్యాతో ఇంగ్లండు చాలా స్నేహంగా ఉంటూ ఉండాలి అమెరికాయొక్క ఆర్థిక బలమును రష్యాయొక్క శక్తి సామర్థ్యమును చూచి అంతటి ప్రబల రాజ్యాల అండదేరుటకు చిన్నరాజ్యాలు జంకుచున్నవి.

ఆంధ్రోనీ ఈడెనుగారి ఉపన్యాసము

బ్రిటిషు విదేశాంగమంత్రియగు ఆంథోనీ యీడెనుగారు చర్చను ముగించుచున్నట్లుపన్యసించిరి.

వివిధరాజ్యాల కూటమును నిర్వహించుటలో సమర్థమైనది బ్రిటిషు సామ్రాజ్యమని ముఖ్యముగా పేర్కొనవలసియున్నది. ఈ సామ్రాజ్యంలోని వివిధ రాజ్యములకు గల పరస్పరాశ్రయము కట్టుదిట్టంగా లేదని కొందరు అంటారు జర్మను విదేశాంగ మంత్రియగు రిబ్బెనుట్రాపు ఆమాట అన్నాడు. కాని అది పొరబాటు. దూరదృష్టితో ఆలోచిస్తే బ్రిటిషు గవర్నమెంటు చేసెడి నిర్ణయములు, ఏర్పాట్లు మంచి పనియే బోధపడగలదు.

యుద్ధం ఆరంభమైన దాదిగా గత 4 సం॥ల నుండియు యితర రాజ్యాలతో బ్రిటిషువారు రహస్యమైన ఒడంబడికలను వేటిని చేసికొనలేదు.

ఆజోర్సు దీవుల విషయములో పోర్చుగలు దేశంతోను, ఫుల్ఛరాం లోహమును జర్మనీకి రవాణాచేయరాదనే విషయములో స్పెయినుతోను, జర్మనీకి క్రోమ్ పరవాణాచేయరాదనే విషయంలో టర్కీతోను రాయబారములను సంప్రతింపులను జరిపియుంటిమి.

కొలది దినముల క్రిందట బెల్జియం, నార్వే, హాలెండు దేశాల స్వతంత్ర ప్రభుత్వములతో కొన్ని ఒడంబడికలను వ్రాసికొనియుంటిమి. ఆ ఒడంబడికలను ఇప్పుడు వెల్లడి చేయజాలము. ఆ దేశాలకు శత్రుబాధనుండి విమోచన కలుగజేసిన తర్వాత ఆ దేశాల విషయంలో వర్తించవలసిన సైనికవ్యవహార సంబంధములు కొన్ని ఆ ఒడంబడికలయందు కలవు.

ఫ్రాన్సు విషయమై చాలా మంది చర్చించియున్నారు. ఫ్రాన్సును జర్మనీ చేతులలో నుండి విడిపించిన తోడనే ఫ్రాన్సుకు సంపూర్ణ స్వాతంత్ర్యమును లభింపజేస్తాము. ఇది ముఖ్యంగా మేము నెరవేర్చెడిపని. వారికి మాతో ఎంత అవసరమున్నదో, వారితో మాకును అంత అవసరమున్నది. మిత్రమండలి సైనికాధికారం ఏ మిత్రరాజ్యాలలోను వర్తింపనేరదు. స్వతంత్ర ఫ్రెంచి ప్రభుత్వమండలి ప్రస్తుతం ఎక్కడ అధికారం చలాయిస్తున్నదో అక్కడ మాత్రమే గాక, ఫ్రాన్సుకు సంబంధించిన వ్యవహారాలలో కూడా అధికారము కల ప్రభుత్వమండలిగా మేము దానిని అంగీకరించాము.

డిగాలీ నీవానితో స్వయంగా మాట్లాడుటకై వారిని ఇంగ్లాండుకు చర్చిలు ప్రధాని ఆహ్వానించాడు. డీగాలీ వచ్చి మాట్లాడుటకు అంగీకరించాడు.

అంతర్జాతీయనీతి నియమములను కాపాడుట కొరకై యీ యుద్ధం చేస్తున్నాము. హిట్లరున్నూ ముసోలీనీయున్నూ తాముమాత్రము అంతర్జాతీయ ఒడంబడికలను శిరసావహించకుండా, ఇతరరాజ్యాల వారు ఆ ఒడంబడికలను గౌరవించి తదనుగుణముగా తమకులాభకరంగా ప్రవర్తించుచుండవలెనని కోరుచుండిరి.

1938 సం॥లో నేను హిట్లరుతో ఒక మారు సంభాషించి యుంటిని. అప్పుడు హిట్లరు నాతో మాట్లాడుతూ వర్సైల్సు సంధిపత్రంమీద జర్మనీని నిర్బంధించి సంతకం చేయించారు అన్నాడు. అయితే లోకరక్షణ ఒడంబడికే సంగతి ఏమిటి అని అడిగాను. దానిమీద జర్మనీ తనయిష్టానుసారంగానే సంతకంచేసిన దన్నాడు. ఆ లోకరక్షణ ఒడంబడికను శిరసావహిస్తానన్నాడు. కాని ఆమాట అతడు అన్నటువంటి 18 మాసాల అనంతరం ఆమాటలన్నీ నీటిమూట లైనాయి. ఏ ఒడంబడికనూ అతడు శిరసావహించలేదు.

అందుకొరకై అమెరికా, ఇంగ్లాండు, చైనా, రష్యాలు కలిసి తోడ్గి జర్మనీ యిటువంటి వక్రధోరణిని అనుసరించకుండా బందోబస్తు చేస్తాయి.

మధ్యధరా సముద్ర ప్రాంతములోను, పశ్చిమ యూరోపులోను కొన్ని ప్రాంతములయందు బ్రిటనుకు ఎక్కువ స్వప్రయోజన ప్రసక్తి ఉన్నమాట నిజమే. మిగిలిన అయిరోపాఖండ ప్రాంతాలకంటె ఆ ప్రాంతాలతో బ్రిటనుకు ఎక్కువగా సాంఘిక వ్యవహార సంబంధం ఉన్నది కాని యావత్తు యూరోపు ఖండము యొక్క శాంతి భద్రతలనే బ్రిటను కోరుచున్నది. ఎంత పెద్ద రాజ్యమైనను తన శక్తికి మించిన విదేశాంగ వ్యవహార బాధ్యతలను వహింపకూడదు. అమెరికా, ఇంగ్లాండు, రష్యాలు కలిసి ప్రపంచమునందు సరకుశాధిపత్యం చలాయించరలెనని కోరుట లేదు.

రష్యాతో కీలైనంత వరకు కలసిమెలసి వ్యవహరింపగోరుచున్నాము. అట్టి సాహచర్యమును సాగించుటకు కొన్ని ప్రతిబంధకములున్నాయి. ప్రభుత్వపద్ధతులకు సంబంధించినవ్యత్యాసము లున్నాయి. అయినప్పటికి రెండు దేశాలవారు పరస్పర పరిచయమును ఎక్కువగా వృద్ధిచేసుకోవాలి

రుమేనియాతోను, పోలాండుతోను రష్యా ఏ విధంగా సంధిచేసికోదలంచెనో, ఆ సంధిషరతుల విషయములో బ్రిటనుతో రష్యా సంప్రదించినది.

ఆసియా ఖండంలోని దూరప్రాచ్య ప్రాంతములందు ఇంగ్లాండుకు సంబంధించిన ఆర్థిక రాజకీయ వ్యవహార భారము అమెరికాకు బ్రిటను ఒప్పచెప్పినమాట అసత్యము. జపాను యొక్క అక్రమాక్రమణలను కూడా తిరిగి జరుగకుండా బందోబస్తు చెయ్యాలి. అమెరికా, రష్యా, ఇంగ్లాండు, చైనారాజ్యాలు తమలో తాముమాత్రమే గాక, యితర చిన్న మిత్రరాజ్యాలతో కూడా యీ విషయమై సంప్రతింపులు సాగించినవి. జపానును పూర్తిగా ఓడించి చైనాకు సంపూర్ణ స్వాతంత్ర్యమును చేకూర్చేవరకును నిద్రపోము.

జపానువారి వశమందున్న బ్రిటిష్ యుద్ధఖైదీలజాబితాను జపానువారు యివ్వవలననియు, ఆ యుద్ధఖైదీల మకాములను పరిశీలించుటకు రెడ్ క్రాసు సంఘమువారికి జపానువారు అనుమతి నొసంగవలెననియు రెడ్ క్రాసు సంఘమువారి ద్వారా ఆ యుద్ధఖైదీలకు కావలసిన వస్తువులను సప్లయిచేయుటకు జపాను అధికారులు అనుమతింపవలెననియు మాస్కోలో నున్న బ్రిటిషు రాయబారి రష్యా ప్రభుత్వము ద్వారా తెలియజేశాను.

ప్రభువులసభలో విదేశాంగ వ్యవహార చర్చ

నేను ప్రభువుల సభలో కూడా విదేశాంగ వ్యాపారముల చర్చ జరిగెను.

విదేశములనుండి వస్తువుల దిగుమతులు

వాణిజ్యశాఖ యేర్పాట్లు

న్యూఢిల్లీ, మే 25:—నిలో సప్లయిల శాఖలో వస్తునీకరణ సంస్థ నొకదాని నేర్పరుచుటతోబాటు, ప్రజలకు కావలసిన చాల వస్తువులను యిప్పటికంటె యెక్కువగా దిగుమతి చేయ వాణిజ్యశాఖవారు యేర్పాట్లు చేయుచున్నారు. బట్టలు, రేయాను, బూట్ పాలిషులు, టూత్ బ్రషులు, హరికేను లాంతర్లు, హార్లిక్సుపాలు (ఆస్ట్రేలియా నుండి) పెన్సిళ్లు, పాళీలు, ఛాంపెయిను కలములు, ముక్కుద్దములు, మిద్యములు (పైప్రెసునుండి) మున్నగువానిని విదేశములనుండి దిగుమతిచేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

ఇండియాలో ఆసియా దేశముల కార్మికసభ

న్యూఢిల్లీ, మే 25: ఆసియాదేశముల అంతర్జాతీయ కార్మిక సభ జరుపవలెనను సూచన త్వరలో కార్యరూపము దాల్చునని అమెరికానుండి వచ్చిన వార్తల వలన తెలియుచున్నది. మొదటి సభను భారతదేశములో జరుపవలెనని కోరుటకు అంతర్జాతీయ కార్మిక కార్యాలయ భారతశాఖ డైరెక్టరు పి. పి. పిళ్ళైగారు మాంత్రియులు వెళ్లియున్నారు సభను ఆహ్వానించుపయనున ప్రస్తుతము ఒక్కటైనామాత్రము భారతదేశమునకు పోటీగా నున్నది. పిళ్ళైగారి ప్రయత్నములు సఫలము కావచ్చును. రాబోవు చలికాలములో ఆసియాదేశముల ప్రథమాంతర్జాతీయ మహాసభ ఈ దేశములో జరుగవచ్చును.

స్థలాభావమువల్ల కమిటీసభల వాయిదా

సభలు జరుపుటకు సిమ్లాలో చోటులేకపోవుటచేత హిందూన్యాయశాస్త్ర క్రోడీకరణకుగాను నియమింపబడిన జాయింటు సెలెక్టుకమిటీసభ ఆగస్టు పవాయిదాపడినది. అది ఢిల్లీలో జరుగును. సిమ్లాలో జరుపదలచిన యుద్ధానంతర వ్యవసాయ పునర్నిర్మాణ కమిటీ సభను, ఇతరసభలను ఈ కారణమువల్లనే ఆపు చేయవలసివచ్చును. ఇదివరకే సిమ్లావెళ్లిన కొందరు కార్యవర్గసభ్యులు జరుపదలచిన సభలకు సిమ్లాలో చోటు లేదు. సర్ రామస్వామి మొదలియారు, సర్ మహమ్మద్ ఉస్మాను, డా॥ అంబేద్కర్లు మాత్రము సిమ్లా వెళ్లదలచుటలేదు. తక్కినవారిదివరకే వెళ్లినారు, లేదా బుధవారంలోగా వెళ్లెదరు.

సాంఘిక వ్యవహార సంబంధం ఉన్నది కాని యావత్తు యూరోపు ఖండము యొక్క శాంతి భద్రతలనే బ్రిటను కోరుచున్నది. ఎంత పెద్ద రాజ్యమైనను తన శక్తికి మించిన విదేశాంగ వ్యవహార బాధ్యతలను వహింపకూడదు. అమెరికా, ఇంగ్లాండు, రష్యాలు కలిసి ప్రపంచమునందు సరకుశాధిపత్యం చలాయించరలెనని కోరుట లేదు.

రష్యాతో కీలైనంత వరకు కలసిమెలసి వ్యవహరింపగోరుచున్నాము. అట్టి సాహచర్యమును సాగించుటకు కొన్ని ప్రతిబంధకములున్నాయి. ప్రభుత్వపద్ధతులకు సంబంధించినవ్యత్యాసము లున్నాయి. అయినప్పటికి రెండు దేశాలవారు పరస్పర పరిచయమును ఎక్కువగా వృద్ధిచేసుకోవాలి

రుమేనియాతోను, పోలాండుతోను రష్యా ఏ విధంగా సంధిచేసికోదలంచెనో, ఆ సంధిషరతుల విషయములో బ్రిటనుతో రష్యా సంప్రదించినది.

ఆసియా ఖండంలోని దూరప్రాచ్య ప్రాంతములందు ఇంగ్లాండుకు సంబంధించిన ఆర్థిక రాజకీయ వ్యవహార భారము అమెరికాకు బ్రిటను ఒప్పచెప్పినమాట అసత్యము. జపాను యొక్క అక్రమాక్రమణలను కూడా తిరిగి జరుగకుండా బందోబస్తు చెయ్యాలి. అమెరికా, రష్యా, ఇంగ్లాండు, చైనారాజ్యాలు తమలో తాముమాత్రమే గాక, యితర చిన్న మిత్రరాజ్యాలతో కూడా యీ విషయమై సంప్రతింపులు సాగించినవి. జపానును పూర్తిగా ఓడించి చైనాకు సంపూర్ణ స్వాతంత్ర్యమును చేకూర్చేవరకును నిద్రపోము.

జపానువారి వశమందున్న బ్రిటిష్ యుద్ధఖైదీలజాబితాను జపానువారు యివ్వవలననియు, ఆ యుద్ధఖైదీల మకాములను పరిశీలించుటకు రెడ్ క్రాసు సంఘమువారికి జపానువారు అనుమతి నొసంగవలెననియు రెడ్ క్రాసు సంఘమువారి ద్వారా ఆ యుద్ధఖైదీలకు కావలసిన వస్తువులను సప్లయిచేయుటకు జపాను అధికారులు అనుమతింపవలెననియు మాస్కోలో నున్న బ్రిటిషు రాయబారి రష్యా ప్రభుత్వము ద్వారా తెలియజేశాను.

ప్రభువులసభలో విదేశాంగ వ్యవహార చర్చ

నేను ప్రభువుల సభలో కూడా విదేశాంగ వ్యాపారముల చర్చ జరిగెను.

గాంధిజీకి "స్వస్థత కలగగానే చూస్తాము"

డాక్టర్ ఖాన్ సాహెబుగారి ప్రకటన

పెషావర్, మే 25:

"గాంధిజీతో నేను సంప్రతించడంవల్ల నాదేశానికి, నా ప్రజలకు ఏదైనా ఉపయోగం వుంటుందని లోచినపక్షంలో కలుసుకుంటాను. మహాత్మునికి స్వస్థత చేకూరి, సమాలోచనలు జరపడానికి తగిన శక్తి ఏర్పడగానే ఆయనను కలుసుకోవాలని అభిలషిస్తున్నాను," అని సరిహద్దు రాష్ట్ర మాజీ ప్రధాని డాక్టరు ఖాను సాహెబుగారు ప్రకటిస్తున్నారు.

గాంధిజీ జిన్నాగారికి వ్రాసిన లేఖను గురించి డాక్టరు ఖాను సాహెబుగారు ఇలా చెప్పారు: "హిందూ ముస్లిం సమస్యా పరిష్కారానికై గాంధి జిన్నాలు ఉభయులు ఒక ఒడంబడికను కుదుర్చుకున్న పక్షమం యావద్భారత దేశానికి శుభోదయ సమయమేనని భావించవలసి వుంటుంది. గాంధి-జిన్నాలకు కుదిరేఒడంబడికలోనే హిందూ-ముస్లిం సఖ్యత సూచనలు ఇమిడివుంటాని"

డాక్టరు ఖాను సాహెబుగార్ని చూడాలని తనకు వున్నట్లు మహాత్ముడు కోరా

శ్రీతడవర్తి సీతారాం శ్రేష్ఠిగారి కుమార్తె వివాహము

చి॥ సౌ॥ అలివేలు
మంగతాయారమ్మ

చిరంజీవి
వెంకటేశ్వరరావు

రాజమండ్రి బట్టలవర్తక సంఘ అధ్యక్షులును, వైశ్య ప్రముఖులును శ్రీ తడవర్తి సీతారాం శ్రేష్ఠిగారి తృతీయ పుత్రిక శ్రీమతి అలివేలు మంగతాయారమ్మగారికిని, రాజమండ్రి కౌన్సిలు శ్రీ మాటేటి సత్యనారాయణమూర్తిగారి తమ్ముడు కీ॥ శే॥ వెంకటరత్నంగారి కుమారుడు శ్రీ వెంకటేశ్వరరావుగారికిని వివాహము యీ నెల 14-వ తేదీ శుభదినము అతి వైభవముగా జరిగెను.

కవి సార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, శ్రీయుతులగు శ్రీ కృత్తివంటి వెంకటసుబ్బారావు, ఆదిపుడి వెంకటసుబ్బారావు, చల్లా సూర్యనారాయణశాస్త్రి, అనుములపెట్టి వెంకటేశ్వర్లు, మరింపల్లి చంద్రశేఖరరావు, గండికోట సూర్యప్రకాశరావు, కె. వరదాచారి, వడ్డికవిగార్లు తదితరులు ఆశీర్వచన పద్యములను చదివిరి.

కుమార్‌రాజా, సర్ ముత్తయ్యచెట్టి, సంఘోద్ధారక శ్రీమద్ది వెంకటసుబ్బయ్య, కపిలేశ్వరపురం జమీందారు, పైడా వెంకటనారాయణ, పైడా శివరామకృష్ణయ్య, రావుబహద్దరు తుంబూడి భగవంతింగుప్త, కె. వి. ముత్తుకృష్ణచెట్టియార్, కె. ఎ. ముత్తుస్వామి గౌండరు, శతావధాని కోమా వెంకటస్వామినాయుడుగార్లు, ఆంధ్ర చాంబరు ఆఫ్ కామర్స్, ఎక్కడను వైశ్యపత్రికా సంపాదకులు, ఆర్యవైశ్య సెంట్రలుకమిటీవారు, తదితరులు వధూవరులను ఆశీర్వదించుచు సందేశములను పంపిరి.

పలువురు ప్రముఖులు, ఉన్నతోద్యోగస్థులు, బంధువులు వివాహమునకు విచ్చేసిరి.

వివాహసందర్భమున శ్రీ సీతారాం శ్రేష్ఠిగారు కవులను, పండితులను, వేద పండితులను సువర్ణములు, ధోవతులు, శాలువలు యిచ్చి సత్కరించిరి. అనేక వేలమంది బీదలకు అన్నదానమును చేసిరి. అనేక సంస్థలకు, పత్రికలకు, వ్యక్తులకు విరాళములనిచ్చిరి.

వివాహసందర్భమున శ్రీ వంకదారి వెంకటసుబ్బయ్య వగయిరాలు పాటకచ్చేరీలను, శ్రీ బు॥ కురంగేశ్వరరావు వగయిరాలు హరికథలను, జరిపిరి. శ్రీ జగన్నాథశర్మగారు వారి బృందము భరతనాట్యమును ప్రదర్శించిరి. ఇంకా అనేక వినోదములు ఏర్పాటుచేయబడినవి.

శ్రీ పైడిల్లి పయిడిస్వామిగారి సన్నాయి పాటతో, బ్యాండువాయిద్యములతో, కోయివాండ్రి నృత్యములతో, తదితర వినోదములతో వధూవరులను విద్యుద్దీపములతో అలంకరింపబడి, నడపబడిన పూలపల్లకీలో అతి వైభవముగా ఊరేగించిరి. (స్వ. వి.)

'P. S. G.' మోటారులను



ఉపయోగించి ...
ఖర్చులను
తగ్గించుకొనుడు

పి.ఎస్ జి. అండ్ సన్సు ఛారిటీ యిండస్ట్రియల్ యిన్‌స్టిట్యూట్,
టీలమేడు : : కోయంబత్తూరు

ఫ్యాక్టరీ: తిరువినాపల్లి. Tel: "VENKATESA"

ఒరిజినల్ వెంకటేశ డైమెండ్లు
(మంచి కాంతి గలవి)

రిజిష్టర్డు ట్రేడ్ మార్కు
ఒరిజినల్ బేబీ స్పెషల్ డైమండ్లు
(నాణ్యమునకు పేరొందినవి)
షరాపు వర్తకులవద్ద ప్రతిచోట దొరకును.
రాళ్లవేసినవగలు ఆర్డరుపై చేసి యివ్వబడును.
ప్రొప్రయిటరు: పి. నంబినాయుడు,
షరాపుమర్చంటు, బిగ్‌బజారు, తిరుచినాపల్లి.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే
ముఖ్యమైన నోటీసు
1944 గోదావరి పుష్కరము

యుద్ధపరిస్థితులవలన ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేవారు 1944 జూన్ నెలలో జరుగు పై ఉత్సవసందర్భమున స్పెషల్ రైళ్లు యేర్పాటు చేయజాలనందుకు విచారించుచున్నారు. రైల్వేరోడ్లలో తగ్గింపుగూడ చేయబడవు.

రైలుబండ్లు అన్నిటిలోను ప్రజలు క్రిక్కిరిసి ప్రయాణము చేయుచున్నారు. కాబట్టి పై ఉత్సవమునకు ప్రయాణము మానుకొనవలసినదిగా ప్రజలను కోరడమైనది.

మద్రాసు, 15-5-44
టి. స్టీఫెన్‌సన్,
చీఫ్‌కమర్షియల్ మేనేజరు.

ఆంధ్ర జర్నలిస్టు కాన్ఫరెన్సు

ఆహ్వానసంఘము ఏర్పాటు

రాజమహేంద్రవరము, మే 22:

నిన్న సాయంకాలము, ఆంధ్రప్రదేశారిణి వారి ఆఫీసులో, శ్రీమద్దూరి హనుమంతరావుగారి అధ్యక్షతక్రింద రాజమండ్రి జర్నలిస్టు ఎసోసియేషనువారి సభ జరిగెను. ఆంధ్ర ప్రాంతీయ జర్నలిస్టు ఎసోసియేషను కార్యదర్శియగు శ్రీ జంధ్యాల లక్ష్మన్నగారును, ఎక్జిక్యూటివు కమిటీసభ్యులను శ్రీ టి. కె. శ్రీమన్నారాయణాచారిగారును సభకు హాజరయిరి.

మూడవ ఆంధ్రరాష్ట్ర జర్నలిస్టు కాన్ఫరెన్సు గోదావరి పుష్కరములోపలలో రాజమహేంద్రవరములో జరుపుటకు తీర్మానించిరి. ఆహ్వానసంఘమును సభవారు ఏర్పాటుచేసిరి. ఆహ్వానసంఘాధ్యక్షులుగా శ్రీ పాలకోటిపాటి సూర్యప్రకాశరావుగారిని, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులగు టి. వి. శివరావు, చిలకమర్తి సత్యనారాయణాచారిగార్లను, జనరలు కార్యదర్శిగా శ్రీ మద్దూరి హనుమంతరావుగారిని సంయుక్తకార్యదర్శులుగా శ్రీయం. వెంకటకృష్ణయ్యనాయుడుగారిని, శ్రీ పైడిమర్రి సత్యనారాయణగారిని ఎన్నుకొనిరి. శ్రీ పైడిమర్రి సత్యనారాయణగారిని కోశాధిపతిగాకూడా ఎన్నుకొనిరి.

విజయనగర సామ్రాజ్య మహోత్సవము

సేవామందిరములో 28, 29 తేదులలో జరుగును

ఈనెల 28, 29 తేదులలో హిందూపురము సేవామందిరమునందు శ్రీ విజయనగర సామ్రాజ్య మహోత్సవము జరుపుటకు ఇచట ఆహ్వానసంఘ మేర్పడినుహోత్సవము విజయవంతముగా జరుపుటకు వలసిన కార్యక్రమములు చురుకుగ జరుపబడుతున్నవి. పై మహోత్సవమును శ్రీ ఆనెగొంది మహారాజగారు ప్రారంభము చేయుదురు. శ్రీ గా॥ హరిసర్వోత్తమరావుగారు అధ్యక్షులుగా నుందురు. ప్రొద్దుటూరు శ్రీ గడియారం శేషశాస్త్రి (శివ భారతము వ్రాసిన కవి), రాజశేఖర శతావధాని (రాణా ప్రతాపసింహ) వ్రాసినవారు వీరికి మొదటివారికి గండపెండేరములు, రెండవవారికి 'కళాప్రపూర్ణ' బిరుదు నివ్వబడునని తెలియచ్చినది.

ఆంధ్రరాష్ట్ర రైతాంగ విద్యాలయము

కృష్ణాజిల్లా దివి తాలూకా ఘంటసాల గ్రామములో 1-6 44 నుండి రైతాంగ విద్యాలయము ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము (రిజిష్టరు) వారి యాజమాన్యమున నడుపబడును. విద్యాలయములో ప్రవేశించగోరువారు రందరును 28-5-44 తేదీలోగా యీ దిగువ నియమముల ననుసరించి దరఖాస్తులు పంపగోరుచున్నాము.

1. చదువను వ్రాయను నేర్చిన రైతు బిడ్డలందరు ప్రవేశార్హులు.

2. (రిజిష్టర్డు) ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ అనుబంధ సంఘములలో సభ్యుడైయుండి ఆయాతాలూకా లేక జిల్లా సంఘముల సిఫార్సుతో దరఖాస్తులు పంపవలయును.

జిల్లా సంఘములు లేనిచోట ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ (రిజిష్టర్డు) కార్యనిర్వాహక సభ్యుని ఆమోదము పొందియుండవలెను.

3. ప్రవేశరుసుము రూ-0-0 విద్యాలయములో ప్రవేశించునపుడు చెల్లించవలెను.

4. జాతి మత భేదములు లేక భోజన వసతులు పునితముగా ఏర్పాటు చేయబడును.

5. విద్యాలయ నిబంధనలను గమనించవలయును.

గొర్రెపాటి వెంకటసుబ్బయ్య
ఆం. రై. అధ్యక్షులు.

దీరాల స్కూలు పాత విద్యార్థి సంఘము

పై సంఘ వార్షిక సమావేశం 26 వ తేదీన గాక 28 వ తేదీన జరుగుతుందని సంఘ కార్యదర్శి తెలియజేస్తున్నాడు.

దీరాల: మద్రాసు ఐ. సి. ఐ కంపెనీ ఏజంటు శ్రీయుత ద్రాక్షారం చంద్రమౌళిగారి కుమార్తె చి॥ సౌ॥ విశాలాక్షి దేవికిని, చి॥ యస్. పుల్లయ్యగారికిని, ద్రాక్షారం వెంకటేశ్వర్లుగారి కుమార్తె అన్నపూర్ణాదేవికిని, యస్. హనుమంతరావుగారికిని ద్రాక్షారం సోదరుడి రాయల్ భవనములో ఆర్యసమాజ పద్ధతులమీద వివాహము అతివైభవముగా జరుపబడెను. (స్వ. వి.)

హైద్రాబాదుకు "షార్టు-వేవ్" రేడియో స్టేషను

హైద్రాబాదు, మే 22:

హైద్రాబాదులో షార్టు-వేవ్ రేడియో స్టేషను పెట్టాలని అనుకున్నారనీ భారతప్రభుత్వంవారు రంగుకు తగిన ఏర్పాట్లు చేయుటానికి అంగీకరించారనీ యంత్రాలు రావటానికి ఇప్పుడున్న ఆటంకాలు పోవటంతోనే కార్యక్రమానికి ఉపక్రమిస్తారనీ తెలుస్తోంది.

ఆం॥ మహాసభ గోదావరి పుష్కరము కమిటీ

వినోదముల కమిటీని రద్దుచేయుట

రాజమహేంద్రవరము, మే 22:

ఆంధ్ర మహాసభ గోదావరి పుష్కరము ఎక్జిక్యూటివు కమిటీసభ, 17 వ తేదీ సాయంకాలము, జిల్లా కమర్షియల్ మ్యూజియము హాలులో, ఉపాధ్యక్షులు శ్రీ విస్సా అప్పారావు పంతులుగారి అధ్యక్షతక్రింద జరిగెను. వినోదముల కమిటీని రద్దుచేయుటకు ఎక్జిక్యూటివు కమిటీవారు తీర్మానించిరి. ఈ తీర్మానమునకు అనుకూలముగా 6 గురును, 2 వ్యతిరేకముగాను వోటుచేసిరి ఈ తీర్మానము ఆంధ్రమహాసభ ప్రతిష్ఠకు భంగకరమని తెల్పుచు ఎక్జిక్యూటివు కమిటీ సభ్యులును, ఆల్ ఇండియా సేవనల్ ఇండస్ట్రీసు ఎక్జిబిషను కమిటీ కార్యదర్శులును, కోశాధిపతియు నగు శ్రీ మద్దాలి వేంకట్రావు బి. ఏ. బి యల్. గారు తమ ఉద్యోగములు అన్నింటికిని రాజీనామా నిచ్చిరి. (స్వ. వి.)

తూర్పు గోదావరిజిల్లా బోర్డు

కాకినాడ, మే 24:

పెద్దాపురం వాస్తవ్యులగు శ్రీ ముప్పన అంకయ్యగారు తూర్పు గోదావరి జిల్లా బోర్డు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవముగ నెన్నుకొనబడిరి. (స్వ. వి.)

రాయలసీమ ఔమనివారణనిధి

వెంకటగిరి మహారాజుగారి విరాళం

కాశీ, మే 23:

రాయలసీమ ఔమనివారణనిధికి శ్రీ వెంకటగిరి మహారాజుగారు 2 వేల రూపాయలు విరాళమొసంగినట్లు ఆంధ్రమహాసభాధ్యక్షులగు సర్. విజయగారు ప్రకటించుచున్నారు.

రాజమహేంద్రవరములో జరుగనున్న గోదావరి పుష్కరోత్సవములకుగాను మైసూరు మహారాజుగారు 1 వేయిరూపాయలు, రాజమండ్రి ఆంధ్రపేపర్ మిల్సువారు 1 వేయి, నేటి శ్రీరామకృష్ణ డాల్మియాగారు 1 వేయి రూపాయలు విరాళమొసంగినట్లుగూడ సర్. విజయగారు ప్రకటించుచున్నారు.

సభలు

ద్వితీయాంధ్రరాష్ట్ర యెరుకల మహాసభ

గుంటూరు, మే 23: పై మహాసభ నిన్న ఇచట జి. వి. పున్నయ్యశాస్త్రిగారి అధ్యక్షతను జరిగింది. వివిధజిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులకు శ్రీ సత్యనారాయణ పొన్నాగారు స్వాగతమిచ్చిరి. గుంటూరు పురపాలకసంఘాధ్యక్షులు రావుబహదూరు తెల్లాకుల జాలయ్యశ్రేష్ఠిగారు సభను ప్రారంభించిరి. యస్. వి. యల్. నరసింహం, వావిలాల గోపాలకృష్ణయ్య, జమిలి నమ్మాళ్వారు ప్రభృతులు క్రిమినల్ ట్రైబ్సు ఆక్టు రద్దుకావాలని కోరుతూ వుపన్యసించిరి. సంఘకార్యదర్శి రామేశ్వరం నాగయ్యగారు వార్షిక నివేదికను సమర్పించిన తరువాత గాంధిజీని విడుదలచేసినందుకు వేవెల్ ప్రభువు నభినందించుచూ, ఇతరరాజకీయ ఖయిదీలను కూడా విడుదలచేయవలసిందని కోరుతూ తీర్మానించిరి. ఎరుకల కనీసపు కోర్కెలకు సంబంధించిన విజ్ఞప్తిని మదరాసు గవర్నరుగారికి పంపుటకు తీర్మానించిరి. ఎరుకలను కూడా షెడ్యూల్డు జాతుల పట్టీలో చేర్చి వారి బాలబాలికలకు వుచిత నిర్బంధవిద్య నొసంగవలసిందనీ, జిల్లాబోర్డులలో వారి ప్రతినిధికి స్థానమొసంగవలసిందనీ ప్రభుత్వమును కోరుతూ తీర్మానాలు చేసిరి.

కోర్టుకక్షిదారులసభ

రేపల్లె — ఈ తాలూకా కక్షిదారుల సభ రిడ్డి శేషయ్యగారి అధ్యక్షతను జరిగింది స్థానిక మునసబుకోర్టులో పార్టీలు పడుచున్న ఇబ్బందులను గురించి పలువురు ప్రసంగించిరి. ప్లీడరు వేమూరి వెంకటేశ్వరుగారు ఇబ్బందులు తొలగుటకేమి జరుగవలయునో వివరించిరి.

రు. 50 లు బహుమతి
కుష్టు, బొల్లి వగయిరా

ఎంతమంది వైద్యులవల్లనూడ కుదరని కుష్టు, బొల్లి వగయిరా వ్యాధులు, యీ బొషర చికిత్సతో తప్పక నయమగును. కావున దీనిని వాడి మీదారను పోగొట్టుకొనుడు. పైపూతకు, లోపలికి సేవించుటకు మందు ఖరీదు రు 4/-లు. స్మృతి తెలియని, పుండ్ల కుష్టు-60 చొరాదులు ఖరీదు రు 3/8/- జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

SANJIWANI AUSHADHALAYA,
No, 44, P. O, Warisaligunj, (GAYA).

గొప్పరకాలు! గ్రాత్త పోకడ!!
నవరత్న బంగారు-కావలసినప్పుడు పొదుపుచేసుకోవచ్చును.

ఉంగరములు

ఇవి బంగారు గల్లుపేరి నవరత్నాలు. లోపల లోహపు కడ్డీమీద బంగారు రేకు తొడగబడియుంది. గార్డి ఖరీదుకి ఎక్కువ గారంటీ.
మా గౌరవాదారులందరు మా టి. సి. యస్. గోల్డెన్ మెటల్ నగలు కొన్ని సంవత్సరాలయిన తరువాత పన్నా తగ్గి తున్నవి, అట్లు లేకుండా చేయవలసిన దని వ్రాసిన లేఖలకు మేము ఈ జీవిత కాల గ్యారంటీ కరాలను ప్రచారంలో పెట్టుతున్నాము.
ఉంగరము 1-8 రూ. 10-0-0.
ఐ. పి. కాల్జి రూ. 0-10-0.
టి. సి. నాగలింగప్ప అండ్ కో.,
280, వాల్‌టాక్సురోడ్, పి. టి. మద్రాసు,
ఏజంట్లు:-శ్రీ కె. ఎస్. తిమ్మప్పశెట్టిగారు.
గోపుచారి బిల్డింగ్సు, కెలారు.

మీకు మంచిరోజులు

మీరు పరీక్ష అయేదీకానిదీ, మీకు వ్యాపారం ఎప్పుడు లాభించేదీ, మీకు ఉద్యోగం ఎప్పుడు వచ్చేదీ, మీ జీవితంలో మంచిరోజులు ఎప్పుడు వచ్చేది తెలియాలంటే నాకు వ్రాయండి.

గో॥ కృష్ణమాచార్యులు,
పావనిజ్యోతిషం, గుడివాడ.

ఆంధ్రాను స్టాకులు
చాలతక్కువ
కాబట్టి, జాగ్రత్తగా
వాడండి

యుద్ధపరిస్థితులవల్ల ఆంధ్రాను లివర్ పాల్టు నప్పుయిలకు దెల్ప తగినవిగా. ఇవుడు స్టాటులు తక్కువ. సాధ్యమైనంతత్వరలో తిరిగి నప్పుయిలు ప్రారంభింపబడును. అప్పుడు శరీరమోపలి పరిశుభ్రతకు, ఆరోగ్యమునకు మీరు ఆంధ్రాను స్టాలును అనుభవింపగలరు.

Allenburys
FAMOUS PRODUCTS
ఆలెన్ అండ్ హాన్‌బరీస్‌వారి పెక్కు సరకులు యిదివరకు వలెనే తృప్తికరముగా ఇండియాలో మిత్రులకింకాలభించుచున్నవి. యుద్ధకాలంలో రవాణాలు మితపరుపబడికొన్నిచోట్ల అసలే వీలులేకపోయినా, పరిస్థితులు చక్కబడటంతోటే సప్లైలు మామూలుగా సాగింపబడుటకు అన్ని ప్రయత్నాలు చేయబడును.

Allenburys
FOODS • FEEDERS • RUSKS
HALIBORANGE • BYNIN AMARA
PASTILLES • LIXEM • CASTOR OIL

Allen & Hanburys, Ltd.
(Incorporated in England)
CLIVE BUILDINGS, CALCUTTA

పండిత నోరిరామశాస్త్రులవారి
ఆయుర్వేద నిలయములో
అన్ని ఆయుర్వేదౌషధములు దొరకును.
అన్నివ్యాధులకు చికిత్సచేయబడును.
హైదరాబాదు.

TIMES
have changed!

A.D.1704 గడియారంలో వివరదారాల నిర్మాణము శ్రీ. శ. 1704 లో చేటి దూసి డ్యూర్ తెంపుటు తదితర రాష్ట్ర వాడకం ఉద్దేశించెను.

A.D. 1944
వెస్టు ఎండ్ హూర్తిగా రాష్ట్ర చేయబడిన గడియారాలు.



గడియారాల్లో ఈ రాష్ట్ర వాడడం, హెయిర్ స్ప్రింగు, యెస్కేపుమెంటు మూవిరి, గొప్ప అభివృద్ధికి కారణమైంది. ఎందువల్లనంటే గడియారము టైము సరిగా చూపటానికి ఇవి చాలముఖ్యము. 'వెస్టుఎండ్' గడియారము లన్నియు ఈ రాష్ట్ల పొతకబడినవే. టైము సరిగా చూపుటకు గ్యారంటీ ఇవ్వబడును. ఉచిత కాటలాగు వ్రాసికొనండి.

WEST END WATCH Co
Bombay Calcutta

రవాణాలు సక్రమంగా లేనందున ప్రదర్శించిన రకాలన్ని దొరకకపోవచ్చు. స్టాకులో నడచు వున్నంతవరకు, ఆర్డర్లు సక్రమంగా నిర్వహింపబడును.
వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి అండ్ కలకత్తా.

వసంత కుసుమాకరం
వెల తులం 1 కి రు. 18-0-0

ఇది ఆయుర్వేద ఔషధములలో ప్రసిద్ధికెక్కిన ప్రముఖ రసాయనము. ఇందు శాస్త్రోక్తముగా తయారైన స్వర్ణము, ముత్యము, పగడము, అభ్రకము, రజతము మొదలగు సుప్రసిద్ధ భస్మములు, కస్తూరి చేరియున్నవి. పలువిధములగు పుష్ప రసములతో శాస్త్రోక్తముగా మర్దన కాబడినది.

ఇది ఇరువది మేహములను (Diabeties etc) పూర్తగ, నూతన భగరోగములను, మధ్యరకములో వచ్చిన నపుంసకత్వమును, శుక్లస్వప్నమును అనేకములగు ముఖ వ్యాధులను పోగొట్టును.

క్షయ, పాండువు, స్త్రీల రుతుమవ్యాధులను పోగొట్టును. దీని సేవనచే మంచి శుక్ర వృద్ధి, శరీర పుష్టి, యౌవన సౌందర్యముకల్గి శరీరము వజ్రతుల్యమగును.

ధన్వంతరీ ఔషధాలయం, కాకినాడ.

245 రకముల ఆయుర్వేద ఔషధములు లభించును.

ట్రాపికల్ ఇన్సూరెన్సు
కంపెనీ, లిమిటెడ్.
హెడ్డాఫీసు: న్యూ ఢిల్లీ.

మా బ్రాంచి సెక్రటరీ ఎల్. సి. నీలకంఠన్‌గారు, గుంటూరు, కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరిజిల్లాలలో ముఖ్యమైన స్థలములందు 1944 మే 29 మొదలు జూన్ 10 వరకు జీతముమీద యిన్‌స్పెక్టర్లను, కమీషన్ పద్ధతిపై ప్రతినిధులను సెలెక్టుచేసికొనుటకు పర్యటన మొనర్చెదరు. వారిని కలిసి సంప్రదించదలచిన అభ్యర్థులు దిగువ అడ్రెసుకు వ్రాసికొనగోరెదము.

ట్రాపికల్ ఇన్సూరెన్సు కం॥ లి॥
5, గోపాలకృష్ణరోడ్డు,
త్యాగరాయనగరు,
మద్రాసు.

చీట్లవేకలు
మంచి పనితనము, సరసమైన ఖరీదు.
వివరములకు వ్రాసి తెలిసికొనుడు:
GOSRIS LIMITED,
209, CLOTH BAZAR ROAD,
ERNAKULAM.

10-వ నేషనల్ ఇండస్ట్రియల్ ఎక్జిబిషన్,

రాజమండ్రి.

కిశాపురం యువరాజుగారి బంగాళాను ఆనుకొనియున్న స్థలంలోనే మీద 1944 జూన్ 9 మొదలు ఆఖరువరకూ జరిగే ప్రదర్శనలలో పైన తెలిపిన ప్రదర్శనము జరుగును. వారివారి వస్తువులు ప్రదర్శించుటకు పారిశ్రామికులకు, శిల్పులకు దివ్యమైన తరుణము. స్టాల్సును వెంటనే బుకింగు చేసికొనండి. వివరములకు:—

ఎన్. నూరుద్దీన్,
మేనేజింగ్ ప్రొప్రయిటరు,
నేషనల్ యిండస్ట్రియల్ యెక్జిబిషన్, రాజమండ్రి.

ఆంధ్రపతితులకు అమూల్య ఉపాయనం

శ్రీ అడవి బాపిరాజుగారి హిమబిందు
ఆంధ్ర నవలాప్రపంచంలో ఒక రసబిందు
ఆంధ్రపతితులకు ఒక అమృతబిందు

ఈ నెల 24 వ తేదీనుంచి హైదరాబాద్ (సిక్కిం) నుంచి ప్రచురితమయే 'మీజాన్'లో దైనందినం ధారావాహికంగా వెలువడనున్నది
పతితులు ప్రతులకై జాగ్రత్తపడండి.

హార్డువేర్ & మెటల్ యిండస్ట్రీస్ కంపెనీ,

HAUZ QAZI, DELHI.

వికర్ టవర్ & పాడ్ బోల్టు, ఆల్ డ్రాప్సు, | కీల్లు, గొలుసులు, స్క్రూ డ్రైవర్లు, సుత్తెలు, రెంచీలు, | స్పానర్లు, వైసులు, ఉలులు, | ప్లెయిన్ ఐరన్‌లు, హాక్ పా బ్లేడ్లు, ఐరన్ గ్లేడ్ పైప్ ఫిట్టింగులు.

అన్నిరకాల కట్టడపు వరికరములు, పనిముట్లు నష్టయి చేయబడును.
వివరములకు వ్రాసి కనుగొనవచ్చును.

"స్టార్ రంగూన్ డైమండ్లు"

ఇతర డైమండ్లకంటె మేలైనవి.
ఏ. సుబ్బరాయులు చెట్టి,
షరాఫ్ మర్చంట్,
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
పరాపు లందరివద్ద దొరకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:—
ది జనరల్ ఇలెక్ట్రిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.
మ్యూనిక్ హౌస్, మౌంట్ రోడ్, మద్రాసు.
ముంబయి, బెంగుళూరు, కలకత్తా, హైదరాబాదు.
మిలిటరీ సర్వీసువలన నిలిచిన నష్టయిలకు అవకాశ లేనందుకు విచారించుచున్నాము.



వేనకువేలమంది చూచి పొగడియున్నారు
మీరు మాత్రం యెందుకు చేయగూడదు?

ఫ్యాషన్ (హిందీ)

(హౌంటు రోడ్.) వెల్లింగ్టన్ లో ఫోన్: 2394.
ప్రదర్శనాలు హామూలు.

రమోలా జ్యోతిప్రకాశ్

నటించిన
హాస్యమయ చిత్రము

మంచలి

(తల్వార్ ప్రొడక్షన్స్ లిమిటెడ్)
సహాయనటులు:
గ్యాని - రాందులారి

2-వ వారం
27-5-44 శనివారంనుండి
మద్రాస్ ప్రభాత్
డిస్ట్రిబ్యూటర్స్:— ఫేమస్ పిక్చర్స్, బెంగుళూరు సిటీ.

మదరాసు ధరలు

మదరాసు, మే 26.

వేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుపోర్టు గిడ్డంగులు) గ్రాన్యులరు పెపిన్‌వస్తు రిలా అసమేనం 68-0-0: 70-0-0 వేరుపెనగమూడె (ఇంగ్లీషు బాండి 500 పౌనుగలది) 1 కి కెక్కు రకం 155 0-0 156-0-0 ఎక్సుపెల్లర్ పేల్చ్ బాక్సులో రకం 161-0-0 162-0-0 పెంకాయ మూడె పొడుగుదబ్బ 1 కి 17-4-9 కొబ్బరి కాయలు (పిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరదాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ రిలెవరి) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు బాండి 500 పౌనుగలది 11 వ రకం స్టాకులేదు.

చక్కెర: కాన్పూరు 45-12-9. 48-14-3. బంగారు, పెండి: పసరము 1 కి (పిల్లరదర) 51-12-0 పెద్దాబంగారు తులం 75-2-0: పసుపెండి తులము 100 కి (రెడి) 134-8-0: తులపెండి 1 కి 1-6-0.

పేల్చ్‌టాక్సు, ప్రత్యేకం.

స్వదేశీ మిల్లునూలు: మదురమిల్లునూలు 20" నెం. (10పౌ॥లకట్ట) బూడిదెరంగు 15 4-0 20½ నెం. హూడ్రి రు. 14-10-0 12½ నెం. ఆర్. కే. రు. 11-14-0. 10½ నెం. దాదుంబి రు. 11-4-0 14½ నెం. దాదుంబి రు 12-4-0 కొయింబతూరు 20½ నెం. స్టేడ్సు (10 పౌ) రు. 14-13-0 20½ నెం. కంబోడియా రు. 15-4-0 40. నెం. కామరేసు రు. 22-14-0 40 నెం. సోమసుందరం రు. 22-14-0 60. నెం. (5 పౌ) కొచ్చిన్ రు. 21-2-0.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, మే 25

న్యూయార్కు ప్రత్తి: జూలై 20.84/20.85 ఆక్టోబరు 20.12/20.14: డిసెంబరు 19.89 19.89 మార్చి 19.83/19.83 మార్చి 19.67/19.69 మే 19.47/19.48 మిడ్లింగ్ హోదా 21.81

జూలై	(గరిష్టదర)	20 85
	(కనిష్టదర)	20-74

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెం		20.80
నిన్న	"	20.70
నేటి ముగింపు వెం		20 84
నిన్న	"	20 79

బొంబయి ధరలు

బొంబాయి, మే 26.

జరిలా ప్రత్తి	నిన్నపాయంత్రం	నేటిమధ్యాహ్నం
మే	—	—
జూలై	430 0	429-8
సెప్టెంబరు	441 0	440-12
పింది హోదరు	132-14	132-6
"పెటిట్మెంటుబటువాడా	131-6	131-6
బంగారు హోదరు	74 9	74-11
"పెటిట్మెంటుబటువాడా	74-9	74 11
పసరము	51-8	51-12

మదరాసు రేడియో

మే 27 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8.30; మ॥ 2.10 టి. కుప్పురావు (క్లారియనెట్) మ॥ 1.40. 2.30: రికార్డులు. 3.0 వి. విశ్వనాథయ్యరు. సా॥ 5.30; రా॥ 10.0 టి. ఏ. వెంకట్రామయ్యరు. 6.40 గీతిక గుచ్ఛము. 7.0 కే. నాగమణి. 7.45 వెంకటగిరియప్ప (వీణ)

మదరాసు 2. ఉ॥ 7.40; మ॥ 2.5; తెలుగులో వార్తలు. సా॥ 7.0 పొరుబు-సైన్యము-పరస్పర సహాయం (తెలుగు ప్రసంగం.) 7.10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

శ్రీ వీరేశలింగకవి స్మృతి

ఈ సాయంకాలం 7 35 గంటలకు 41.25 మీటర్లలో శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు శ్రీ వీరేశలింగము పంతులుగారిని గూర్చి తెలుగులో ప్రసంగము చేయుదురు.

ఈ వారపు చిత్రాలు

(మద్రాసులో)

కినిమా సెంట్రల్—"చెంచులక్ష్మి"
బ్రాడ్వే } "జగదల ప్రతాపన్"
పారగన్ }
క్రౌన్—"ఉత్తమి"
గెయిటీ—"భర్తృహరి"
సరస్వతి—"భక్త చేత"
ప్రభాత్—"మన్ చ్చాలీ"
సాగర్—"రామరాజ్య"
స్టార్—"శకుంతల"
వెల్లింగ్టన్—"ఫాషన్"
రీగల్—"దర్శన్"
సెలెక్టు—"టార్పిడో"
మినర్వా-Two Girls on Broadway
రాక్సీ—"Victory Through Air Power"
న్యూగ్లోబ్-Flesh and Fantasy
న్యూఎల్‌ఫిన్‌స్టన్—Hello Beautiful
వెస్టెండ్— Princess O'rourke
కాసినో—Jitterbugs

పర్గో - లాక్సు

ఏకేదశవారిక్కి. తీయగా నుండును. పిత్తము, తలనొప్పి, కడుపులో వాయువు మొదలైనవాటిని కూలుకూలును.
ఏజెంట్లు కావలెను.

బర్మాయుద్ధం

1 వ పేజీ తరువాయి

పాన్సుగి కదులుకొని కొండలకు అడ్డు పడకచ్చు.

బిషన్‌పూర్ రంగం

సిల్చార్ రస్తాను పశ్చిమాన్నుంచీ, ఉత్తరాన్నుంచీ సేనలు తెచ్చుకోలేక పోయాడు తెగించి ముందుకు తోసుకవస్తేనే గాని జపాను సేనకు తెన్ను కనిపించలేదు అందువల్ల కొండలు చుట్టుచుట్టి లోగ్టక్ సరస్సుదరిజేరాడు. మధ్యదాన్లో రెండు వంతెనలు ఎగరగొట్టి, అక్కడంతా మందుగరులు నాటాడు. అక్కడనుంచి రస్తాపై 3 వేల అడుగుల ఎత్తునవున్న కొండలపైకి దూసుకోమంటే దూసుకోమన్నాడు. 5 సార్లు పోటు పొడిచాడు. కాని తెల్లవారే సరికి మళ్లీ కనిపించలేదు. దగ్గరవున్న ఒక వూరుచేరి అక్కడ బంగారు కూర్చున్నాడు. బ్రిటిషు టాంకుదళం పదాతిదళం శత్రువుపైకి తరిమాం. 30 శత్రుశవాలు ఆ గ్రామప్రాంతాల కనిపించినయి.

వర్షాలు వచ్చేలోపునే

అ. ప్రె కాండీ కార్యాలయ విలేఖరి రేమండ్ ఓకెలీ ఇల్లా వ్రాస్తున్నాడు: కృతనిశ్చయుడై, నిస్పృహుడై, పట్టుదలతో బాగా వర్షాలు వచ్చేలోపునే ఇంఫాలును చేజిక్కించుకుంటామని శత్రువు సర్వాత్మనా విజృంభిస్తున్నాడు విమానాశ్రయాలన్నీ కాజేద్దామనీ, ధాన్యాగారాలన్నీ కొల్లగొడదామనీ తయారవుతున్నాడు. అన్ని దెబ్బలకు మిత్రపైకులు తట్టుకున్నారు. శత్రువులెన్నో సేనలు తెచ్చుకున్నా మనవారు తమ పట్టుమటుకు వదలేదిలేదు. మిట్కినాలాంటి ఇతర రంగాలకోసం అట్టేపెట్టిన రిజర్వులన్నీ ఇక్కడికే తెస్తున్నాడు.

మిట్కినా మట్టడి

అ ప్రె. యుద్ధవిలేఖరి గోపాలన్ ఇల్లా వ్రాస్తున్నాడు. మిట్కినాపైకి చక్రబంధంగా మనసేనలు దూసుకువస్తున్నయి. పట్నం పశ్చిమాన, విమానాశ్రయం, రైలురోడ్డు జంక్షను మనవశమైంది. రాత్రి మనసేనలపై దెబ్బతీశాడుగాని మనం జాగ్రత్తపడి తరిమేశాం. మూడు చోట్ల మిత్రసేనల అదలకించి పారిపోవాలని చూశాడు గాని సాధ్యపడనివ్వలేదు. మూడురోజులుగా వాన, ఈదురుగాలి ఏర్పడించినయి. ఇవాళ చక్కగా తెరపి ఇచ్చింది.

ఈ రెండురోజులుగా వున్న మాంద్యాన్ని పురస్కరించుకొని శత్రువు కొంచెం దిటవు పరచుకొన్నాడు. ఇంకొన్నాళ్లు తట్టుకుంటే ప్రమాదం తప్పుతుందని ఆశపడుతున్నాడు. ఇప్పుడుచూస్తే శత్రువుకు బాగా పనికివచ్చే సేన వెయ్యికిదాటి కనిపించదు. పట్నంనుంచి తప్పించుకు పోదామంటే దాన్లన్నీ మిత్రసేనచే బందుచేయబడినవి. సందుదొరుకుతుందా జారిపోదామా అని చూస్తున్నాడు. మిత్రసేనల వుధృతం ఎందువల్ల తగ్గినా శత్రువు గుండె కొంచెం దిటవుపడింది. ఏమైనా గాని ఆట్టేకాలం శత్రువు నిలవి వుండలేడు.

విజేతలకు బహుమతులు

జంబూబాం, వాకాంగ్ యుద్ధాల్లో సెగ్గిన 23 వ బైనాసేన అధిపతి అయిన లియోకు విజయపతాకాలను స్టిల్వెల్ బహూకరించాడు. మిత్రసేనల ప్రతాపాన్ని లియో వుగ్గడిస్తూ మోగాంగ్ ప్రాంతాల పెద్ద వర్షాలు రాకపూర్వం జోరుగా యుద్ధం-మహా జరిగితే రెండు వారాలకు మించదేమో నన్నాడు.

ఇటలీ యుద్ధం

1వ పేజీ తరువాయి

లిరీలోయలోనుండి జర్మనులను పంచమసైన్యదళాలు తరిమివేస్తున్నవి. హిట్లర్ శ్రేణి ద్వారా అనేకసైనికదళములు వేగం వచ్చేస్తున్నవి. రోమ్‌ప్రాంతముపై బాంబులు రాత్రి బాగా పడినవి. రోమనగరానికి యుద్ధరంగానికి మధ్యదారిలోని జర్మను రాకపోకల మార్గములపై నిన్న అమితంగా విధ్వంసక చర్యలు జరిగినవి.

అక్వినో ఖాళీ యైనది

అక్వినో ఖాళీయైనదని జర్మన్ వార్తాసంస్థ ప్రకటించింది. పాంటికొర్వోను ఖాళీచేసి జర్మనులు వెళ్లిపోయినారని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వార్త. సెట్టూనో బీచ్ హెడ్-దక్షిణరంగపు టిర్రేనియన్ సముద్రపుకొన మధ్యభాగంలో గల కోస్తా కత్తియను ఖాళీచేసి జర్మనుసేనలు వచ్చేసినవని జర్మన్ వార్తాసంస్థ ప్రకటించింది. ఆపియన్ మార్గానికి ఈశాన్యాన గల పర్వత పంక్తిని ఆనుకుని వున్న ప్రదేశంలోకి జర్మనులు మరలి వచ్చినారు. పాంటికొర్వో, పీడ్ మాంట్ ప్రాంతాలలో నిన్నంతా ఘోరయుద్ధం జరిగిన తర్వాత, జర్మన్ దళాలు మెల్ల్ కత్తులోకి మరలి వచ్చినవి.

సమీపంలో పరీక్షా సమయం

పంచమసైన్య ప్రధానభాగం, ఆంజియో బీచ్ హెడ్ బలంతో కలిసిన తర్వాత ఉభయపక్ష యుద్ధవ్యూహ పరిశీలకులు ముందు రాగలకార్యక్రమంపై ఆలోచనలు సాగించారు. రోమ్: గరం చేరకమునుపు నూత్నంగా ఏర్పడే యుద్ధరంగంలో పెద్ద యుద్ధం జరుగుతుందని వారిభావన.

లిరీలోయలో పికో అధీనమైనతర్వాత దానికి తూర్పున మిత్రబల పురోగమనం సాగిపోతున్నది. సానో అనే ప్రదేశం స్వాధీనమైనది.

ఏడ్రియాటిక్ కత్తులో భారతదళాలు 20 మంది జర్మన్ సైనికులను చంపి, ఓర్టోనావద్ద 3 గురు సైనికులను ఖైదీలుగా చిక్కించుకున్నారని తెలుస్తున్నది.

పశ్చిమాన జనరల్ అలెగ్జాండర్ విజృంభణ సఫలమై, అక్కడి జర్మను సేనలు దెబ్బతింటే, కెసల్‌రింగ్ సేనలు ఏడ్రియాటిక్ కత్తునుండి తరలిపోవచ్చును.

పురపాలకసంస్థలో పార్టీప్రభుత్వానికి తావు లేదు

పౌరసన్మానానికి ఘోషుగారి ప్రత్యుత్తరం

మదరాసు, మే 25:

'పురపాలకసంస్థలో పార్టీప్రభుత్వానికి తావు లేదు. పౌరసత్కారసందర్భంలో భేదాభిప్రాయాలు ఉండటానికి అవకాశ లేదు పరమదైవ పత్రికా రచయితయు మంచి పరువు ప్రతిష్ఠగల పౌరుడును పరస్పర ఆశ్రయముకలవారు. పురపరిపాలనను అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతో పత్రికలు చేసే విమర్శలను సద్భావంతో గ్రహించాలి గాని అన్యథా ఎంచరాదు' అని మదరాసు కార్పొరేషను ఒప్పగించిన పౌరసన్మానానికి ప్రత్యుత్తర మొసగుచూ అమృతబజారు పత్రికా సంపాదకులు శ్రీ తుషారకాంతి ఘోషుగారు నిన్న సాయంత్రం చెప్పిరి.

శ్రీ ఘోషుగారు కార్పొరేషను భవనానికి రాగానే, మేయరు డా॥ నియమతుల్లాగారు కమిషనరు శ్రీ ఓ పుల్లారెడ్డిగారు స్వాగత మిచ్చి సభాస్థలమునకు తోడ్కొని పోయిరి. డా॥ నియమతుల్లాగారు సన్మానపత్రం చదివి సమర్పించారు.

శ్రీతుషార్ కాంతిఘోష్ గౌరవార్థం విందు

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితృ సంఘం, పత్రికారచయితల తమిళ సంఘాల తరపున శ్రీ తుషార్ కాంతిఘోష్ గారికి నిన్న సాయంత్రం మదరాసు మహాజనసభ హాలులో అల్పాహారవిందు జరిగింది. అనంతరం జరిగిన సభకు శ్రీ కె. పి. విశ్వనాథ అయ్యర్ గారు అధ్యక్షత వహించారు

శ్రీమతి కస్తూరిబాయి గాంధి, విజయరాఘవాచార్రి, వి. ఎస్. రామస్వామి శాస్త్రి, శ్రీ వెదురుమూడి శేషగిరిరావు (ఆంధ్రపత్రిక సహాయసంపాదకులు), రాజగోపాలన్, టి. ఎం. సబిట్ గారల మరణానికి సంతాపం తెలుపుకూ వారి వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ అందరూ నిలబడి వుండగా తీర్మానం ఆమోదించబడింది. అనంతరం శ్రీ ఘోష్‌గారు కొన్ని హితవచనాలు చెప్పారు. పత్రికా రచయితలను వారి కెరుక పరచటంతో సభ ముగిసింది.

బెంగాలీ సంఘంవారు గూడా ఘోష్ గారికి నిన్న త్యాగరాయ నగరంలో మితాహారవిందు చేశారు.

అద్దకపుబట్టలవిడుదల

చెక్‌స్టయిలు కమిషనరు ప్రకటన

బొంబాయి, మే 25:

చెక్‌స్టయిలు కమిషను జారీచేసిన ఒక ప్రకటన ద్వారా మిల్లుబట్టల విడుదలకు నిర్ణయించిన కొలపరిమితి చేతి అద్దకపు గుడ్డలకుగూడ వర్తించును. మిల్లుబట్టలవలెనే అద్దకపు బట్టలకు గూడ ధరలు నిర్ణయించు పని కిని, ముద్రలు వేయు పనికిని పూనుకొనవలసినదని చెక్‌స్టయిలు కమిషనరు రాష్ట్రీయ ప్రభుత్వములను కోరియున్నాడు. ఈ యేర్పాట్లు త్వరలో అమలులోనికి రావచ్చును.

1944 సం॥ ఏప్రిల్ లోగాని అంతకు పూర్వంగాని చెక్‌స్టగుర్తులు వేయబడిన గుడ్డ నంతటిని (అద్దకపు గుడ్డలతో సహ) 1944 సం॥ డిసెంబరు 31 తేదీలోపుగా విడుదల చేయవలెనని చెక్‌స్టైల్ కమిషనరు మరియొక ప్రకటన గావించియున్నాడు. కొద్ది సరుకగట్టియు, రాష్ట్రీయప్రభుత్వములనుండి మినహాయింపులు పొంది నట్టి వస్త్రములు గూడ, ధరలు వేయనట్టియు, చెక్స గుర్తులు వేయనట్టి బట్టలన న్నిటి నిడిసెంబరు 31 వ తేదీ లోపుగా విడుదల చేయవలసి యున్నది డిసెంబరు 31 వ తేదీ లోపుగా బట్టనంతటిని విడుదల చేయవలసిన యెడల వర్తకులు తమవద్ద నున్న సరుకును నిరాలస్యముగా చిల్లరగా అమ్మివేయవలెననుట స్పష్టము. అ ప్రె.

గోదావరి వెస్టరన్ డెల్టా రైతుమహాసభ

ఏలూరు తా॥ పోతునూరుగ్రామంలో జూను 3 వ తేదీ ఉ॥ 9 గం॥

అధ్యక్షులు: శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు, సి. బి ఇ.
(చెన్నరాష్ట్ర వ్యవసాయకుల సంఘము)
ప్రారంభకులు: రా॥ బ॥ కల్లిచిట్టి అబ్బాయినాయుడుగారు.
గోదావరి వెస్టరన్ డెల్టా రైతుసోదరు లెల్లరు విచ్చేయ ప్రార్థన.
చలసాని రామయ్య, మంగళంపల్లి చంద్రశేఖర్ } కార్యదర్శులు. జవ్వాది లక్ష్మయ్య, ఆహ్వానసంఘాధ్యక్షుడు.

పశ్చిమగోదావరిజిల్లా రైతుమహాసభ

ఏలూరు తాలూకా పోతునూరుగ్రామంలో జూను 3, 4 తేదీలు.

అధ్యక్షులు: శ్రీ కల్లూరి సుబ్బారావుగారు, ఎం. ఎల్. ఏ.
ప్రారంభకులు: శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు, సి. బి ఇ.
(అధ్యక్షులు, చెన్నరాష్ట్ర వ్యవసాయకుల సంఘము)
పతాకోత్సవం: శ్రీమతి భారతీదేవరంగా (మాజీఅఖిలభారతకిసాన్ సభాధ్యక్షురాలు)
చేతిపరిశ్రమల ప్రదర్శనం: శ్రీ కలగర నాగభూషణచౌదరిగారు, బి ఏ., బి. ఎల్.
ప్రతినిధి రుసుము రు. 1/-
జిల్లాలోని రైతుసోదరు లందరు తప్పక విచ్చేయ ప్రార్థన.
కొమ్మారెడ్డి బాపయ్య,
ఆహ్వానసంఘాధ్యక్షుడు.
సామవేదం సత్యనారాయణమూర్తి,
కార్యదర్శి.

షరా:—పోతునూరుగ్రామం ఏలూరుకు 7 మైళ్లు. బస్సు సర్వీసు కలదు. వీలుచోట స్టేషనుకు 6 మైళ్లు. బండ్లు దొరకును. తూర్పునుండి బస్సులమీద వచ్చువారు గుండుగొలనువద్ద దిగవలెను. బండ్లు ఏర్పాటు చేయబడును.

కలరు కుంకము

సరస్వతి:—లక్ష్మన్నగారూ! ఎప్పుడు లేని కళ నేడు మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటక్కా అది.
లక్ష్మమ్మ:—కాదక్కా! ఏమంటారా! మొన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదూ! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారిదగ్గిర కలర్ కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అందేకళ!
సరస్వతి:—ఆ అడ్రసు నాకుగూడ చెప్పుడు తెప్పించుకుంటాను.
లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు
144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

అబ్బా! గొంతులో నొప్పి!!
కండలు పెరిగివున్నాయేమో!
మరి ఆకండలను ఆపరేషన్ చెయ్యాలా?
అక్కరలేదు! గొంతులో పెరుగు కండలను ఆపరేషన్ లేకయే

టాన్‌సినాల్

గ్యారంటీగా కుదుర్చును.
అన్ని మందుల షాపుల్లో దొరుకును.
టాన్‌సినాల్ లేబరేటరీ,
68, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు.

జాతకఫలములు

జననవేదీ జననకాల ఘడియలుగాని, ప్రస్తుత యింయమించు వయస్సుతో 2 అరవేలుయొక్క ముద్రలుగాని పంపినచో జాతకునియొక్క ఆయుర్భాగ్యములు, కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 25 సలములు వ్రాసి రు 2/4/- లకు వి.పి.గా పంపబడును. 5 ప్రశ్నలకు (ఒక జాతకమునకు సంబంధించినవి)గాని ఒక సంవత్సర మాస ఫలములకుగాని రు 1/4/- లు అగును. (తాయెత్తులు గూడ యీయబడును.)

ఆకెళ్ల వెంకటశాస్త్రి,
గోపాలపురం & పోస్టు (మచూ) తణుకు, (ఎం. ఎస్. ఎం. రైల్వే) తూ॥ గోదావరిజిల్లా.

ఉచితము
గాఢంగా నిద్ర పట్టుటకు

అద్భుతమైన శాస్త్రీయ పరిశోధన

మా "వెస్టన్" వాసన చూచినచో గాఢంగా నిద్రపట్టుతుంది. రెండుగంటలవరకు మేలుకువరాదు. రెండుగంటలలోపుగా మేలుకోవాలంటే "యాక్షన్"ను వాసన చూపాలి. ఇదీ హామీ చేయవు.

"వెస్టన్", "యాక్షన్" కొనువారికి అందమైన యువతుల ఆర్టుఫోటోల సెట్టు పంపబడును. వెస్టన్ సీసా రూ. 2-15-0, యాక్షన్ రూ. 2-15-0. పోస్టేజి వేరు. 8 (2-69)

AMERICAN MAGIC HOUSE,
(A. P.) Halqa No. 22, Amritsar.

అశోకా - వీట్

స్త్రీల జననేంద్రియాలకు అమోఘంగా గుణాన్నిచ్చు ఈదివ్యౌషధము అమూల్యమైన ఓషధులచే తయారు చేయబడినది. గర్భస్రావం, స్త్రీల గ్రంథుల బలహీనతను పోగొట్టుటలో మిక్కిలి ప్రశస్తమైనది. ఋతువ్యాధులకు బాగుగా పనిచేయును. గర్భాశయరోగాలకుఔషధరాజము. (8)

RAYMANN LABORATORIES,
Post Box No. 12210 - Calcutta.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.
వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం.

కస్తూరికలిసిన ఔషధం.
మైథున్, మైథాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.
వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,
18/1&19, Lower Chitpur Road
CALCUTTA.



శ్రీమద్భగవద్గీత

కద్దరుబైండు వెల రూ. 2-0-0.
ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-8-0

ఆంధ్ర గ్రంథమాల,
పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

ప్రాణయుద్ధ

క్షీణించిన వీర్యశక్తిని పెంపొందించును. నరములకు పటుత్వమును కండపుష్టి నిచ్చును.
మెదడుపని చేయువారికి ఆత్మమిత్రము.
మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
107, బ్రాడ్వే, మదరాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No, 7 Thambu Chetty Steet, G.T., Madras.